teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

## డీజీపీ నియామకంపై సుప్రీంకోర్టు డెడ్‌లైన్



- 4 వారాల్లోగా తేల్చాలని యూపీఎస్సీకి ఆదేశం
- రాష్ట్రాల జాప్యంపై ధర్మాసనం సీరియస్
- బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

05

ములుగు | సంపుటి : 04 | సంచిక : 215 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 6 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల ʼ5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## గ్రూప్-1 అభ్యర్థులకు హైకోర్టు
# భారీ ఊరట




- నియామకాలు సక్రమమేనంటూ గ్రీన్ సిగ్నల్
- ముగిసిన సుదీర్ఘ ఉత్కంఠ
- పరీక్షల నిర్వహణ పారదర్శకమే అంటూ స్పష్టం

తెలంగాణలో గ్రూప్-1 నియామక ప్రక్రియకు సంబంధించి గత కొంతకాలంగా కొనసాగుతోన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఎంపికైన అభ్యర్థులకు భారీ ఊరటనిస్తూ తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక తీర్పును గురువారం వెలువరించింది. గ్రూప్-1 నియామకాలపై గతంలో సింగిల్ బెంచ్ విధించిన స్టేను సీజే ధర్మాసనం కొట్టివేసింది.








## ఉచిత హామీలపై
# సుప్రీం సీరియస్

### విచారణకు గ్రీన్ సిగ్నల్.. రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని డిమాండ్

ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచిత హామీలపై దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని విచారించేందుకు సుప్రీం కోర్టు అంగీకరించింది. ఓటర్లను ప్రభావితం చేసేలా ఇచ్చే ఈ హామీలు ప్రజాస్వామ్య ఎన్నికల స్వచ్ఛతను దెబ్బతీస్తున్నాయనే అంశాన్ని కోర్టు గంభీరంగా పరిగణనలోకి తీసుకుంది. ఈ పిల్‌ను న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ దాఖలు చేశారు. ఉచిత పథకాల పేరుతో ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలు చేస్తున్న పార్టీలపై కఠిన చర్యలు అవసరమని పిటిషన్‌లో పేర్కొన్నారు.



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): ఈ అంశం దేశవ్యాప్తంగా రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. పిల్‌లో ప్రధానంగా అసంబద్ధమైన ఉచిత హామీలు ఇచ్చే రాజకీయ పార్టీల గుర్తులు, రిజిస్ట్రేషన్‌లను రద్దు చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలు ప్రభుత్వ ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పిటిషనర్ వాదించారు. ప్రజలకు సాధ్యంకాని వాగ్దానాలు చేసి ఓట్లు పొందడం ఎన్నికల నైతికతకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ తరహా హామీలను నియంత్రించేలా స్పష్టమైన చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ అంశం ప్రజాస్వామ్య వ్యవస్థకు సంబంధించిన కీలక ప్రశ్నగా మారింది. ఈ అంశంపై మార్చి చివరిలో సమగ్ర విచారణ చేపట్టాలని సుప్రీం కోర్టు

మిగతా 2 లో



## హామీల పేరిట లూటీ చేస్తున్నారు

సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు
మహిళలకు ఫ్రీ.. పురుషుల వద్ద రెట్టింపు వసూలా

.. వివరాలు 2లో

## తెలంగాణ పంచాయతీలకు కేంద్రం గుడ్‌న్యూస్



15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల
తొలి విడతగా రూ.259.36 కోట్లు కేటాయింపు
మంత్రి సీతక్క చొరవకు లభించిన ఫలితం

.. వివరాలు 2లో

## నిధులపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా



సీఎం రేవంత్‌కు బండి సంజయ్ సవాల్
కరీంనగర్‌కు రూ.1400 కోట్లు ఇచ్చామన్నది పచ్చి అబద్ధం
ఏయే పనులకు ఖర్చు చేశారో బయటపెట్టాలని డిమాండ్

.. వివరాలు 2లో

## ప్రభుత్వ దవాఖానాల ప్రక్షాళనకు శ్రీకారం

జిల్లాల బాట పట్టిన వైద్య ఆరోగ్య శాఖ హెచ్‌ఓడీలు
రంగంలోకి ముగ్గురు కీలక అధికారులు




హైదరాబాద్, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేషెంట్ల ఇబ్బందులను తీర్చేందుకు వైద్య ఆరోగ్య శాఖ బరిలోకి దిగింది. ఇందుకోసం రాష్ట్ర వైద్యారోగ్య శాఖలోని మూడు ప్రధాన డిపార్ట్‌మెంట్ల హెచ్‌ఓడీలు గురువారం నుంచి జిల్లాల బాట పట్టనున్నారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డాక్టర్ నరేంద్ర కుమార్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్ (డీహెచ్), తెలంగాణ వైద్య

మిగతా 2 లో

## కుట్రలు పన్నిన న్యాయ పోరాటంలో గెలిచాం

### హైకోర్టు తీర్పుపై సీఎం రేవంత్ హర్షం



హైదరాబాద్, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): గ్రూప్ -1 నియామకాలపై తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పుపై సీఎం రేవంత్ స్పందించారు. ఎవరెన్ని కుట్రలు పన్నిన న్యాయ పోరాటంలో గెలిచామని హైకోర్టు తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ట్వీట్ చేశారు. గ్రూప్ -1 నియామకాలపై హైకోర్టు తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను. ఎందరు,

మిగతా 2 లో




### జాబ్ క్యాలెండర్ లేదు కానీ..
## నెలకు ఒక స్కామ్ క్యాలెండర్ ఇచ్చారు

తెలంగాణ చరిత్రలో రేవంత్ రెడ్డి ఒక బూతుల సీఎం
మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): జాబ్ క్యాలెండర్ ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్ నెలకు ఒక స్కామ్‌తో స్కాం క్యాలెండర్

మిగతా 5 లో

## పార్లమెంట్‌లో అనూహ్య పరిణామం

ప్రధాని ప్రసంగం లేకుండానే ధన్యవాద తీర్మానం ఆమోదం
మోదీ స్పీచ్ లేకుండానే ముగిసిన ఘట్టం



2

## మహాత్మా గాంధీ ఏం పాపం చేశారు

ఉపాధి హామీ పథకం మార్పులపై భట్టి నిప్పులు

హైదరాబాద్, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): మహాత్మా గాంధీ ఏం పాపం చేశారని ఉపాధి హామీ పథకం నుంచి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తొలగించిందని డిప్యూటీ సీఎం

మిగతా 5 లో





## రికార్డు స్థాయి దిశగా.. మేడారం ఆదాయం

మొదటి రోజే రూ. 2.49 కోట్లు దాటిన కానుకలు
మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన హుండీల కౌంటింగ

5

# గ్రూప్-1 అభ్యర్థులకు హైకోర్టు భారీ ఊరట

- నియామకాలు సక్రమమేనంటూ గ్రీన్ సిగ్నల్
- ముగిసిన సుదీర్ఘ ఉత్కంఠ
- పరీక్షల నిర్వహణ పారదర్శకమే అంటూ స్పష్టం




తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో గ్రూప్-1 నియామక ప్రక్రియకు సంబంధించి గత కొంతకాలంగా కొనసాగుతోన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఎంపికైన అభ్యర్థులకు భారీ ఊరటనిస్తూ తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక తీర్పును గురువారం వెలువరించింది. గ్రూప్-1 నియామకాలపై గతంలో సింగిల్ బెంచ్ విధించిన స్టేను సీజే ధర్మాసనం కొట్టివేసింది. విచారణ సందర్భంగా ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గ్రూప్-1 నియామకాలు సక్రమమేనని పరీక్ష పారదర్శకంగానే జరిగిందని తేల్చి చెప్పింది. పరీక్షలో అవకతవకలు జరిగినట్లుగా ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. అయితే, కాగా, గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, కరెక్షన్, బయోమెట్రిక్ నిబంధనల అమలులో లోపాలు ఉన్నాయంటూ పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ బెంచ్ ధర్మాసనం గ్రూప్-1 ఫలితాలను రద్దు చేస్తూ సంచలన తీర్పునిచ్చింది. అంతేకాకుండా, జవాబు పత్రాలను తిరిగి మూల్యాంకనం చేయాలని లేదా అవసరమైతే పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఆదేశిస్తూ అప్పట్లో నియామకాలపై స్టే విధించింది. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఎంపికైన అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేశారు. ఈ క్రమంలోనే ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను ఎత్తివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రభుత్వం వేగంగా స్పందించి ఎంపికైన 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేసింది. అయితే, ఈ నియామకాలు కోర్టు ఇచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటాయని ధర్మాసనం అప్పుడే స్పష్టం చేసింది. అయితే, ఇవాళ వెలువడిన తుది తీర్పుతో 562 మంది గ్రూప్-1 అభ్యర్థులు త్వరలోనే పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు.

# పార్లమెంట్‌లో అనూహ్య పరిణామం



న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్‌లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రపతి ప్రసంగం తర్వాత ప్రధాని ఇచ్చే సమాధానం అనంతరం ధన్యవాద తీర్మానాన్ని ఆమోదిస్తారు.అయితే, ఈసారి సమావేశాల్లో 2004 తర్వాత ఫస్ట్ టైమ్ ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం లేకుండానే లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించింది. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆరోపిస్తూ ఇండియా కూటమి ఎంపీలు సభలో నినాదాలు చేస్తూ గందరగోళం సృష్టించారు. 2020 చైనా సరిహద్దు ఉద్రిక్తతలకు సంబంధించి మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం.నరవణే రాసిన పుస్తకంలోని అంశాలను ప్రస్తావించేందుకు రాహుల్ గాంధీని అనుమతించలేదని ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. బుధవారం కూడా ప్రధాని మోదీ సభలో మాట్లాడాల్సి ఉండగా విపక్షాల నిరసనల కారణంగా సభ వాయిదా పడింది. గురువారం కూడ కూడా సభ ప్రారంభమైన కొద్దిసేపటికే ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే స్పీకర్ ఓం బిర్లా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ఆమోదించినట్లుగా ప్రకటించి సభను వాయిదా వేశారు.

# తెలంగాణ పంచాయతీలకు కేంద్రం గుడ్‌న్యూస్

**15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల**

**తొలి విడతగా రూ.259.36 కోట్లు కేటాయింపు**

**మంత్రి సీతక్క చొరవకు లభించిన ఫలితం**




తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. గత కొంతకాలంగా నిలిచిపోయిన 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తూ కేంద్ర ఆర్థిక శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా తొలి విడతగా రూ.259.36 కోట్లను కేటాయించింది. అయితే, రాష్ట్రంలో గ్రామ పంచాయతీల గడువు ముగిసినప్పటికీ ఎన్నికల నిర్వహణలో జాప్యం జరగడంతో కేంద్రం నిధులను పూర్తిగా నిలిపివేసింది. అయితే, ఇటీవల పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తి కావడంతో నిధుల విడుదలకు ఉన్న సాంకేతిక అడ్డంకులు తొలగిపోయాయి. కాగా, ఈ నిధుల సాధనలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేకంగా చొరవ చూపారు. పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి కేంద్ర ప్రభుత్వంతో నిత్యం సంప్రదింపులు జరపడం, ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయడంలో ఈ నిధులు విడుదలయ్యాయి. రాష్ట్రానికి కేంద్రం ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు సుమారు రూ.3 వేల కోట్ల వరకు నిధులు అందాల్సి ఉంది. ఈ క్రమంలోనే విడతల వారీగా నిధుల విడుదల భాగంగా రూ.259.36 కోట్లు విడుదలయ్యాయి. తాజాగా విడదులైన నిధులతో గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు ఇతర అత్యవసర అభివృద్ధి పనులకు వినియోగించనున్నారు.

# కుట్రలు పన్నిన న్యాయ పోరాటంలో గెలిచాం

మొదటి పేజీ తరువాయి

ఎన్ని కుట్రలు పన్ని.. ఉద్యోగ నియామకాలను అడ్డుకోవాలని చూసినా.. వారి కుట్రలు, కుతంత్రాలను ఛేదించి న్యాయ పోరాటంలో విజయం సాధించాం. న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో ఎంపికైన 563 మంది గ్రూప్ -1 అభ్యర్థులకు నా అభినందనలు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారి గ్రూప్ -1 అధికారులుగా మీరు నియమితులయ్యారు. ఇక రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునరంకితం కావాలని పిలుపునిస్తున్నాను' అని పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పుతో గ్రూప్ 1 ఉద్యోగులకు ఊరట లభించింది. గ్రూప్ 1 ఎగ్జామ్స్ రద్దు చేయాలని గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును హైకోర్టు ఇవాళ(ఫిబ్రవరి 5) రద్దు చేయడంతో ఉద్యోగాలు పొందిన 562 గ్రూప్ 1 అభ్యర్థులకు లైన్ క్లియర్ అయింది. 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి టీజీపీఎస్ సీ 2024ఫిబ్రవరి 19న నోటిఫికేషన్ ఇచ్చింది. 2024 జూన్ 9న ప్రిలిమ్స్, 21 నుంచి 27 వరు మెయిన్స్ పరీక్షలు జరిగాయి. 2025 మార్చి 30న ఫలితాలు వెల్లడించింది. ఏప్రిల్ 16 నుంచి 21 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరిగింది. గ్రూప్ 1పరీక్ష నిర్వహణ, మూల్యాంకణంలో అవకతవకలు జరిగాయిని.. తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. 2025 ఏప్రిల్ 17న పిటిషన్లను విచారించిన హైకోర్టు గ్రూప్-1 నియామక ప్రక్రియను ఆపాలని



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. గ్రూప్ 1 కు ఎంపికైన మొత్తం 562 మందికి 2025 సెప్టెంబర్ 27న సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. దీంతో గ్రూప్ 1 నియామకాలపై డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వడంపై స్టే ఇవ్వాలని కోరారు. 2025అక్టోబర్ 7న జస్టిస్ సూర్యకాంత్, జోయమాల్య బాగ్చిల ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. ఇరు వర్గాల వాదనల అనంతరం స్టే ఇచ్చేందుకు నిరాకరించింది కోర్టు. ఈ కేసుకు సంబంధించిన పిటిషన్లన్నీ 2025 అక్టోబర్ 15న హైకోర్టులో విచారణకు రానుండడంతో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది... హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పాటించాలని సూచించింది. వీలైనంత త్వరగా పిటిషన్లు విచారించి ఆదేశాలివ్వాలని చెప్పింది. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్ల విచారణను సుప్రీం కోర్టు ముగించింది. అనంతరం గ్రూప్ 1ను రద్దు చేయొద్దంటూ ఉద్యోగ నియామక పత్రాలు పొందిన కొందరు అభ్యర్థులు,టీజీపీఎస్ సీ, ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ వేశారు. 2025 అక్టోబర్ 15న ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు స్టే విధించింది. తుది తీర్పుకు లోబడే నియామకాలు ఉండాలని స్పష్టం చేస్తూ తుది తీర్పును 2026 ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది. 2026 ఫిబ్రవరి 5న (ఇవాళ) తుది తీర్పును వెల్లడించిన హైకోర్టు డివిజన్ బెంచ్ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. గ్రూప్ 1 ఎగ్జామ్స్ సక్రమంగా జరిగాయని.. అవకతవకలు జరిగినట్టు ఆధారాలు లేవని తెలిపింది. దీంతో ఉద్యోగులకు ఊరట లభించింది.

# ఉచిత హామీలపై సుప్రీం సీరియస్



మొదటి పేజీ తరువాయి

ధర్మాసనం అంగీకరించింది. ఎన్నికల హామీలపై ఇప్పటికే వివిధ వాదనలు వినిపిస్తున్న నేపథ్యంలో ఈ కేసు కీలక మలుపు కావచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఉచిత హామీల నియంత్రణపై న్యాయపరమైన స్పష్టత రావాలని పలువురు కోరుతున్నారు. ఈ కేసు ఫలితం భవిష్యత్ ఎన్నికల విధానాలపై ప్రభావం చూపే అవకాశముంది. దేశ రాజకీయాల్లో ఈ విచారణ ఆసక్తికరంగా మారనుంది.

# హామీల పేరిట లూటీ చేస్తున్నారు



హైదరాబాద్, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డిని రెండేళ్లలో అభివృద్ధి ఏం చేశారని ప్రశ్నిస్తే మహిళకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అంటున్నారు. ఉచిత ప్రయాణం అంటే స్త్రీలకు ఫ్రీ ఇచ్చి, పురుషులకు రెట్టింపు చార్జీ వసూలు చేయడమేనా? అని ప్రశ్నించారు. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఆయా పార్టీల ముఖ్యనేతలు రంగంలోకి దిగారు. అభ్యర్థుల్ని గెలిపించుకునే బాధ్యతల్ని బుజాన వేసుకున్నారు. ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. గురువారం కేటీఆర్ సిరిసిల్ల మున్సిపల్ ఒకటవ వార్డు జ్యోతి నగర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పెన్షన్లు నాలుగు వేలకు పెంచుతామని చెప్పారు. పెంచలేదు. ఎన్నికల తరువాత రైతుబంధు అంటున్నారు. రైతు బంద్‌కి ఎన్నికలకు ఏం సంబంధం? ఫ్రీ స్కూటి ఇస్తానని, ఇవ్వకుండా లూటీ చేస్తున్నారు. నాపై కోపంతో సిరిసిల్ల జిల్లా తీసేస్తారట. మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే బాగుంటుందని అంటున్నారు. జ్యోతినగర్ అభివృద్ధి విషయంలో ఏమైనా తప్పు జరిగితే క్షమించండి. కేసీఆర్ కిట్ తీసివేశారు, కేసీఆర్ పేరు ఉందని తీసేస్తారా? అవసరమైతే ఇందిరమ్మ కిట్ అని పేరుపెట్టి, కొనసాగించాలి. కొత్త సంక్షేమ పథకాలు ఇవ్వడం కాదు, ఉన్న పథకాలు తీసేశారు. ఇక్కడి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి, జ్యోతినగర్ ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తాను.హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక పట్టించుకోని ప్రభుత్వానికి బుద్ధి చెప్పే అవకాశం ఇదే'అని వ్యాఖ్యానించారు.

# నిధులపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా



హైదరాబాద్, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో కరీంనగర్‌కు రూ.1400 కోట్లు ఇచ్చానంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలాడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. సీఎంకు నిజంగా దమ్ముంటే ఆ నిధులు ఎప్పుడు ఇచ్చారు? ఏయే అభివృద్ధి పనులకు ఖర్చు చేశారు? అనే వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 'నన్ను కోసినా నయాపైసా లేదు' అని పదే పదే చెప్పిన రేవంత్ రెడ్డికి నిధులు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని కేంద్రాన్ని నిందించడం విచిత్రంగా ఉందన్నారు. 'రేవంత్ రెడ్డిగారు మీలో రోశం, పౌరుషం చచ్చిపోయిందా? కేసీఆర్ పంపే మూటలతోనే ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా? అందుకే ఆ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటే చెప్పండి కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం. మా భుజం మీద తుపాకీ పెట్టి ఇతరులను కాలుద్దామంటే ఆ ట్రాప్‌లో ఇరుక్కోవడానికి మేం సిద్ధంగా లేం. సీఎంకు రోషం, పౌరుషం చచ్చిపోయిందని ఒప్పుకుంటారా?. కేసీఆర్ పంపే మూటలను ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా? అందుకే కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటారా?. మీకు చేతగాదని ఒప్పుకుంటే కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం"అని అన్నారు. కరీంనగర్, వరంగల్ పట్టణాలను జంట నగరాలుగా మార్చి డంపింగ్ యార్డ్‌ను తరలిస్తానని సీఎం చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. డంపింగ్ యార్డు తరలింపు కోసం కేంద్రం నుండి రూ.50 కోట్లు మంజూరు చేయించడంతోపాటు చెత్త బయో మైనింగ్ కోసం మరో రూ.18 కోట్లు విడుదల చేసినా ప్రత్యామ్నాయ స్థలం చూపకుండా కాంగ్రెస్ ప్రభుత్వమే అడ్డుకుంటోందని ఆరోపించారు.

# ప్రభుత్వ దవాఖానాల ప్రక్షాళనకు శ్రీకారం

మొదటి పేజీ తరువాయి

విధాన పరిషత్ (టీవీవీపీ) కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగి వ్యవస్థను గాడిలో పెట్టేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించారు. విడతల వారీగా జిల్లాలకు వెళ్లి అక్కడ గ్రౌండ్ లెవల్ మీటింగ్స్ పెట్టనున్నారు. ఈ మేరకు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ల నుంచి సూపరింటెండెంట్లు, రేడియాలజిస్టులు, నర్సింగ్ డిపార్ట్‌మెంట్ల ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేస్తారు. ముఖ్యంగా రిఫరల్ సిస్టమ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. సీహెచ్‌సీ, జిల్లా హాస్పిటల్స్ పరిష్కారమయ్యే చిన్న కేసులనూ నేరుగా గాంధీ, ఉస్మానియా వంటి టీచింగ్ హాస్పిటల్స్‌కు రాసి పంపుతున్నారు. ఫలితంగా ఆయా హాస్పిటల్స్‌పై తీవ్ర భారం పడుతోంది. ఈ విధానాన్ని సరిదిద్దేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్గొండ జిల్లాలో ప్రయోగాత్మకంగా ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నారు. అక్కడ వచ్చే ఫలితాలను పరిగణనలోకి తీసుకొని, మిగతా జిల్లాల్లోనూ ఈ పద్ధతిని అమలు చేయనున్నారు.

# బాల కుమారస్వామి జాతరలో పాల్గొన్న మంత్రి సీతక్క





అంకన్నగూడెం, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): ములుగు మండలం అంకన్నగూడెం గ్రామంలో బాలకుమారస్వామి జాతర సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క పాల్గొని ఆలయ మరమ్మతుల పనులకు పంచాయతీ రాజ్ శాఖ ద్వారా సుమారు 5 లక్షల రూపాయలతో పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ బాలకుమారస్వామి జాతరకు రావడం సంతోషంగా ఉందని గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు,సన్న బియ్యం, సీసీ రోడ్లు వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని బాలకుమారస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆయా ప్రాంతాల గ్రామ సర్పంచులు ఉప సర్పంచులు గ్రామస్థులు, మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 4వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి తరుపున చల్లా ధర్మారెడ్డి ప్రచారం



పరకాల, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పరకాల పట్టణంలోని 4వ వార్డులో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ అభ్యర్థి చిలువేరు సునీతని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పరకాల పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో బిఆర్ఎస్ పార్టీకి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని ఆయన పేర్కొన్నారు.

బిఆర్ఎస్ పాలనలో పరకాల మున్సిపాలిటీ అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని, అదే అభివృద్ధిని కొనసాగించాలంటే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే చిలువేరు సునీతకి 4వ వార్డు ప్రజలు పూర్తి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జవ్వాజి శంకర్‌ను ముందస్తుగా అరెస్టు



జగిత్యాల, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): కరీంనగర్ జిల్లాలోని గుమ్లాపూర్ చొప్పదండిలోజరిగే సీఎం రేవంత్ రెడ్డి ప్రోగ్రాం ఉన్నందున తెలంగాణ ఉద్యమకారుడు టీయూఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు జవ్వాజి శంకర్ ను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కి తీసుకురావడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడానికి జగిత్యాల జిల్లా ఉద్యమకారుల అందరినీ కలుపుకొని ప్రయత్నం చేస్తున్న విషయం పోలీసులకు తెలవడంతో వినతి పత్రం ఇవ్వడానికి అనుమతి లేదని ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. ఉద్యమకారులారా ఒక్కసారి ఆలోచించండి సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ ఉద్యమకారులకు ఎందుకు దొరకడం లేదు.ఉద్యమకారుల గురించి మాట్లాడం లేదు. ఇలాంటి ముందస్తు అరెస్టులు తెలంగాణ ఉద్యమం సమయంలో జరిగేవి కానీ తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ఉద్యమకారులను ఇలా అరెస్టు చేయడం చాలా బాధాకరం కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపులో ఈ ఉద్యమకారుల భాగస్వామ్యం కూడా ఉంది అని మర్చిపోతున్నారు. పోలీస్ లు అరెస్ట్ చేసిన సందర్భంగా జవ్వాజి శంకర్ మాట్లాడుతూ ఇకనైనా ఉద్యమకారులకు న్యాయం చెలని ముఖ్యమంత్రిని కోరడం జరిగింది.

## ప్రచారం సరే మేనిఫెస్టో

# ఏమైంది

ప్రధాన పార్టీలకు ప్రజల ప్రశ్న

ఎన్నికల ప్రచారంలో ప్రకటించని మేనిఫెస్టో

అడ్రస్ లేని హామీలు

గాలి మాటలు నీటి మూటలు




మహబూబునగర్, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): ఎన్నికలు వస్తున్నాయి పోతున్నాయి రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన అడుగంటి పోతుంది. తెలంగాణ రాష్ట్రంలో గత 2023 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చినా కూడా నేటికీ ఈ రాష్ట్రంలో ప్రధాన సమస్యలు రైతు సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, వ్యవసాయ కూలీలు, ఉద్యోగాల భర్తీ, ఇచ్చిన హామీలు శూన్యం. గతంలో ఈ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పాటు పరిపాలించిన భారత రాష్ట్ర సమితి కడుపునిండా దిగమింగి చివరకు ఈ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసి ప్రజాక్షేత్రంలో చావు దెబ్బ తిన్న సంగతి ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎందుకు గుర్తు పెట్టుకోలేక పోతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏ పార్టీ చూసినా అదే తంతు అదే వంతు అదే అవినీతి ఎక్కడ అవినీతి ఎక్కడిది నిజాయితీ ఎక్కడ అభివృద్ధి ఈ రెండు పార్టీలు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల ప్రజలకు సమాధానం చెప్పవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలు తీవ్ర వ్యతిరేకత చూపిస్తూ అనుకూలమైన స్థానాలను ఓట్లను అధికార పార్టీకి దక్కకుండా చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా అధికార కాంగ్రెస్ పార్టీకి చుక్కలు చూపించే సమయం ఆసన్నమైనట్టు తెలుస్తుంది. చేసిన తప్పు గత ప్రభుత్వం పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని దోపిడీ చేసిన సంగతి తెలిసినా కూడా ప్రజలు అధికార కాంగ్రెస్ పార్టీపై తిరుగుబాటు బావుట ఎగరవేస్తున్నట్టు తెలుస్తుంది. మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలోని వనపర్తి, కొల్లాపూర్, గద్వాల, నారాయణపేట, మహబూబ్ నగర్, జిల్లాతో పాటు ఉమ్మడి జిల్లాలోని 18 మున్సిపాలిటీలలో అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు సాధించకపోతే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మనుగడ సాధించడం అసాధ్యమని తెలుస్తుంది. ఇది అదునుగా భావిస్తూ బలమైన ప్రతిపక్ష పార్టీ భారత రాష్ట్ర సమితి ప్రజా బలం ప్రజల్లో పేరు పొందిన పార్టీ బొలోపితం అయ్యే అవకాశం కనిపిస్తుంది. మరోపక్క భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో తమ ఉనికిని కూడా కాపాడుకోలేని పరిస్థితి నెలకొన్నది. దేశంలో భారతీయ జనతా పార్టీ 2014 ఆ తర్వాత జరిగిన 2019 పార్లమెంటు ఎన్నికల్లో రెండుసార్లు బిజెపి ప్రభుత్వం ఆ పార్టీలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ రెండుసార్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆ తర్వాత జరిగిన 2023 ఎన్నికల్లో కూడా తిరిగి మూడోసారి బిజెపి దేశంలో అధికారంలోకి వచ్చింది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఉమ్మడి జిల్లాల్లో బిజెపి ప్రభావం శూన్యం. గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా బిజెపి పార్టీ మనుగడ సాధించడం కష్టమని తెలుస్తుంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయలేని ప్రధాన పార్టీలు బిజెపి కాంగ్రెస్, మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎక్కడ కూడా మేనిఫెస్టోను విడుదల చేయకుండా తప్పుడు హామీలు తప్పుడు ప్రచారాలు చేయడం తప్ప స్పష్టమైన మేనిఫెస్టోను విడుదల చేయకపోవడం పట్ల విమర్శలు వస్తున్నాయి. వనపర్తి జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లో ప్రధాన సమస్యలు ప్రధానంగా మిగిలిపోతున్నాయి. ముఖ్యంగా వనపర్తిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు, బైపాస్ రోడ్డు, రోడ్డు వెడల్పు పనులు, శాశ్వత తాగునీటి సమస్య, మున్సిపల్ పార్కుల అభివృద్ధి, ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం, స్వచ్ఛమైన తాగునీరు, మిషన్ భగీరథ, రామన్ పాడు ప్రాజెక్టు, ప్రాజెక్టుల నుంచి ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించలేని పాలక ప్రభుత్వాలు ఈ ఎన్నికల్లో ఎందుకు ఓట్లు అడుగుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చేతకాని గత భారత రాష్ట్ర సమితి ,ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచించి నట్టేట ముంచడానికి ఎలాంటి హామీలు ఇవ్వకుండా మేనిఫెస్టో ప్రకటించకుండా. ప్రచారంలో కాపీ పేస్టింగ్, రికార్డింగ్ లు హోల్డింగ్ లు, కరపత్రాలు, ఆటోల ద్వారా హామీలను అన్ని పార్టీలు ఒకే రీతిలో ప్రచారం చేయడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పాటు భారత రాష్ట్ర సమితిగా కారు గుర్తు చేయి గుర్తును ఓడిస్తూ మరోపక్క బిజెపి పార్టీ కమలం గుర్తును కూడా ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓడిస్తూ స్వచ్ఛందంగా స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన 42 మంది కౌన్సిలర్ అభ్యర్థులకు ఓట్లు వేయడానికి వనపర్తి ప్రజలు సిద్ధంగా ఉంటూ తెలుస్తుంది. వనపర్తి మున్సిపాలిటీ తో పాటు ఇతర మున్సిపాలిటీలో స్వతంత్ర అభ్యర్థులు రంగంలో దిగి రంగ ప్రవేశం చేస్తూ ప్రచారంలో దూసుకుపోవడమే కాక ప్రజలలో వ్యక్తిగతంగా పేరు పొందుతూ గెలవడం ఖాయం అని తెలుస్తుంది. మున్సిపాలిటీ ఎన్నికలలో పదవుల కోసం పాకులాడుతూ ప్రజా సమస్యలను పట్టించుకోని నాయకులను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తూ స్వతంత్ర అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు చైతన్యమైనట్లు తెలుస్తుంది. స్పష్టమైన హామీలు ఇవ్వకుండా మాయ మాటలతో మేము గెలిస్తే ఉద్దరిస్తామని ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో ఇండిపెండెంట్ స్వతంత్ర అభ్యర్థులను గెలిపించడానికి వనపర్తి మున్సిపాలిటీ తో పాటు పెబ్బేరు కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, గద్వాల, నారాయణపేట, మహబూబ్నగర్ జిల్లాలోని మున్సిపాలిటీలోని ప్రజలు ఇప్పటికే ఒక వేదికగా తీర్పు చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఏమి జరుగుతుందో ఎన్నికల ఫలితాల తర్వాత వేచి చూడాలి.

# డిజిటల్ విద్యాభివృద్ధి లక్ష్యంగా స్మార్ట్ టీవీ పంపిణీ



ములుగు జిల్లా, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా పరిధిలోని ఎంపియుపిఎస్ గౌస్‌పల్లి పాఠశాలలో గురువారం అదానీ గ్రూప్ వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమం కింద డిజిటల్ విద్యాభివృద్ధి లక్ష్యంగా స్మార్ట్ టీవీ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీ సంపత్ రావు హాజరై డిజిటల్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో సాంకేతికత విద్య అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుందని తెలిపారు. దృశ్య- శ్రవణ పద్ధతుల ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోవడంతో పాటు, ఎక్కువ కాలం గుర్తుంచుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ వనరుల వినియోగం ద్వారా విద్యార్థుల అభ్యసన నైపుణ్యాలు మెరుగుపడతాయని తెలిపారు. తర్వాత జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ, గౌరవ జిల్లా కలెక్టర్ గారి మార్గదర్శకత్వంలో ములుగు జిల్లాలో విద్యార్థుల ఇంగ్లీష్ భాషా నైపుణ్యాల అభివృద్ధికి అమలవుతున్న దిశా ఫౌండేషన్ వారి లెర్న్ టు రీడ్ ఇంగ్లీష్ ఇన్ 90 డేస్ కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయడంలో స్మార్ట్ టీవీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గత సంవత్సరం 8 పాఠశాలలకు గౌరవ కలెక్టర్ గారి ఆదేశానుసారం అదానీ గ్రూప్ వారు స్మార్ట్ టీవీలను అందచేశారని, వాటిని ఉపాధ్యాయులు సమర్థ వంతంగా ఉపయోగించుకుంటూ డిజిటల్ విద్య ను అందిస్తున్నారని తెలియచేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం సహకారం అందించిన అదానీ గ్రూప్ ప్రతినిధులకు మరియు ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన గౌరవ కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కి సమ్మయ్య, అదానీ గ్రూప్ ప్రతినిధులు ప్రశాంత్, శివ ప్రసాద్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గల్లంతైన మృతదేహాన్ని బయటకి తీసిన ఎస్డిఆర్ఎఫ్ బృందం





హసన్ పర్తి, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): హసన్ పర్తి వద్ద పండ్లు అమ్ముకునే మస్తాన్, సోను అనే ఇద్దరు ఎస్ఆర్ఎస్పి కెనాల్ లో చేతులు కడుకోవడానికి దిగి గల్లంతైనారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే తెలంగాణ ప్రత్యేక పోలీస్ మామునూర్ నాలుగో బెటాలియన్ కు చెందిన ఎస్డిఆర్ఎఫ్ ఆర్ఎస్ఐ వేణు నేతృత్వంలోని 20 మంది సభ్యుల బృందం వెంటనే ఘటన స్థలానికి బయలుదేరింది. ఎస్ఆర్ఎస్పి కెనాల్ వెంబడి సుమారు 30 కిలోమీటర్ల మేర గాలింపు చర్యలు చేపట్టారు గాలింపు చర్యలు మంగళవారం నుండి కొనసాగించగా నేడు గురువారం మధ్యాహ్నం ఒక మృతదేహం( మస్తాన్ ) లభించింది. రెండు రోజులపాటు ఎస్డిఆర్ఎఫ్ శ్రమించిన మృతదేహం లభించలేదు. దీనితో ఎస్డిఆర్ఎఫ్ బృందం అధునాతన టెక్నిక్స్ అయినా అండర్ వాటర్ సెర్చ్ ను ఉపయోగించి తీగరాజులపల్లి వద్ద ఎస్ఆర్ఎస్పి కెనాల్లో గురువారం రోజున ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి మధ్యాహ్నం మృతదేహన్ని (మస్తాన్) కనుగొని బయటకి తీశారు.ఎస్డిఆర్ఎఫ్ బృందం ఇంకా సోను కొరకు గాలింపు చర్యలు చేపట్టుతూనేవుంది. నాలుగో బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ వీరన్న, ఎస్డిఆర్ఎఫ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ రవి మరియు అధికారులు ఎస్డిఆర్ఎఫ్ బృందాన్ని అభినందించారు.

# కేయులో ఈనెల 7న మెగా జాబ్ మేళా

## పోస్టర్ ఆవిష్కరించిన కేయూ విసి ఆచార్య ప్రతాపరెడ్డి



హనుమకొండ కేయు, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్, హైదరాబాద్ మేజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్తంగా హైదరాబాద్ లో సి.ఐ.ఎస్ టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీ (శనివారం) ఉదయం 10:30 నుండి సాయంత్రం 4:30 వరకు మెగా జాబ్ మేళా కేయూ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్ సంచాలకులు డాక్టర్ చిర్రా రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం చేతుల మీదుగా ఆవిష్కరించారు. జాబ్ మేళా 2023, 2024, 2025 మరియు 2026 సంవత్సరాలలో పాస్ అవుట్ విద్యార్థులందరికీ అవకాశం ఉంటుంది అని, ఎంపిక అయిన అభ్యర్థులు హైదరాబాద్ కేంద్రంలో పనిచేయాల్సి ఉంటుంది.మొత్తం 400 మంది అభ్యర్థులను ఎంపిక చేసుకునే విధంగా ఈ మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుంది. ఎంపికైన వారికి వెంటనే నియామక పత్రం ఇవ్వబడనుంది. డాక్టర్ చిర్రా రాజు తెలిపారు, 2023, 2024, 2025, 2026 సీటు పాస్ అవుట్ విద్యార్థులు ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలి. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఆచార్య బి. సురేష్ లాల్, ఆచార్య రాజేంద్ర కట్ల, ఆచార్య ఎస్. నరసింహ చారి, ఆచార్య మామిడల ఇస్తారి, ఆచార్య వై. వెంకయ్య, ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు డాక్టర్ సంతోష్, బొల్లం కిరణ్, మేజిక్ బస్ ఫౌండేషన్ బాధ్యులు రాకేష్ ల్యాదేల్ల, నందేశ్వర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి





పరకాల, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): పరకాల గడ్డపై కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి లేదు. గురువారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 12వ వార్డు కోడెల మౌనిష దిలీప్ మరియు 21వ వార్డు అభ్యర్థి సూదమల్ల రమేష్ గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతితో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందామన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని,ఒక ప్రణాళిక వ్యవస్థతో పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు టిఆర్ఎస్ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కి లేదని, దళితుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చినారు అని, దళితులకు మూడెకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, దళితబంధు వంటి మోసపూరిత హామీలతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. పరకాల పట్టణం అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్ ప్రయాణం, ఇందిరమ్మ చీరల పంపిణీ, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

# కాంగ్రెస్ కుగుణపాఠం చెప్పాలి

**మున్సిపల్ ఎన్నికలలో బారాస జెండా ఎగరడం ఖాయం**

**బారాస పార్టీ అభ్యర్థి శీలం రామ శైలజ మధు**



ములుగు, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): రామ శైలజ మధు మాట్లాడుతూ ములుగు ను మున్సిపాలిటీని చేసింది బారాస ప్రభుత్వం కెసిఆర్ అని బిఆర్ఎస్ ప్రభుత్వంలోని మున్సిపాలిటీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో మున్సిపాలిటీల అభివృద్ధికి కోట్ల రూపాయలు కేటాయించి మౌలిక సదు-పాయాలు రోడ్లు డ్రైనేజీలు పారిశుధ్యం తాగునీరు వంటికీలక అంశాల్లో చరిత్రత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని ప్రజలు స్పష్టంగా గుర్తించారని తెలిపారు కాంగ్రెస్ బిజెపి పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఉపయోగించుకోవాలని చూస్తున్నాయని తప్ప పట్టణ అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళిక లేదన్నారు ఖాళీ హామీలు మోసపూరిత మాటలకు ప్రజలు ఇక మోసపోరాన్ని అన్నారు. రైతులకు రైతుబంధు రైతు భరోసా పథకం ఇచ్చి రైతు అండగానిలిచిన ఆపద్బాంధవుడు కెసిఆర్ అని ప్రజలకు తెలియజేసి ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ వాళ్ళు వస్తే ప్రభుత్వం దొంగ హామీలను నిలదీసి ప్రశ్నించాలని తెలిపారు తొమ్మిదో వార్డులో మమ్మల్ని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు తొమ్మిదో వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# దేశీయ రవాణా రంగంలో సహకార విప్లవం

## భారత్ ట్యాక్సీ సేవలను ప్రారంభించిన అమిత్ షా

## ప్రైవేట్ ఆధిపత్యానికి చెక్ - డ్రైవర్లకే పట్టాభిషేకం




న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): దేశీయ రవాణా రంగంలో సరికొత్త విప్లవానికి తెరలేచింది. విదేశీ పెట్టుబడులతో నడిచే ప్రైవేట్ సంస్థల ఆధిపత్యానికి చెక్ పెడుతూ, దేశంలోనే తొలిసారిగా సహకార రంగం ఆధ్వర్యంలో నడిచే 'భారత్ ట్యాక్సీ' ప్లాట్‌ఫామ్‌ను కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా గురువారం లాంఛనంగా ప్రారంభించారు.రెండు నెలల విజయవంతమైన పైలట్ ప్రాజెక్ట్ అనంతరం, ప్రస్తుతం ఈ సేవలను ఢిల్లీ-ఎన్‌సీఆర్, గుజరాత్ రాష్ట్రాల్లో అందుబాటులోకి తెచ్చారు. రానున్న రెండేళ్లలో దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈ సేవలను విస్తరిస్తామని అమిత్ షా ప్రకటించారు. మూడేళ్లలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ద్వారక నుంచి కామాఖ్య వరకు భారత్ ట్యాక్సీ సేవలు అందుబాటులో ఉంటాయి' అని ఆయన పేర్కొన్నారు.

### డ్రైవర్లకే లాభాలు - జీరో కమిషన్

ప్రస్తుతం ఈ రంగంలో ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి సంస్థలదే హవా నడుస్తోంది. అయితే భారత్ ట్యాక్సీ పూర్తిగా 'జీరో కమిషన్', 'సర్జ్-ఫ్రీ' (ధరల పెంపు లేని) విధానంతో పనిచేస్తుందని అధికారులు తెలిపారు. ఇందులో వచ్చే లాభాలను నేరుగా డ్రైవర్లకే పంచుతామని, ఇది పూర్తిగా డ్రైవర్ల యాజమాన్యంలో నడిచే సంస్థ అని మంత్రి స్పష్టం చేశారు.

### ప్రమాద బీమా.. సామాజిక భద్రత

ఈ ప్లాట్‌ఫామ్‌లో డ్రైవర్లను సారథులు'గా వ్యవహరిస్తారు. వారికి కేవలం ఆదాయమే కాకుండా ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, రిటైర్మెంట్ సేవింగ్స్ వంటి సామాజిక భద్రతను కూడా కల్పిస్తున్నారు. ఎనిమిది ప్రముఖ సహకార సంస్థల మద్దతుతో, మల్టీ-స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీల చట్టం-2002 కింద ఈ సంస్థను ఏర్పాటు చేశారు. పైలట్ ప్రాజెక్ట్ సమయంలోనే 3 లక్షల మందికి పైగా డ్రైవర్లు ఇందులో చేరగా, లక్ష మందికి పైగా వినియోగదారులు రిజిస్టర్ చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఢిల్లీ, గుజరాత్‌లలో ఇప్పటికే రోజుకు 10 వేలకు పైగా రైడ్లు నడుస్తున్నాయని, ఇప్పటి వరకు రూ.10 కోట్లను నేరుగా డ్రైవర్లకు పంపిణీ చేశామని సహకార మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వినియోగదారులు ఈ యాప్ ద్వారా కార్లు, ఆటోలు, టూ-వీలర్లను బుక్ చేసుకోవచ్చని సూచించింది.

# నాణ్యత ప్రమాణాలతో లక్ష్యసాధనకు కృషి చేయాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. చల్లా మధుసూదన్**



భూపాలపల్లి, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): నిర్దేశించిన లక్ష్యాల సాధనకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పరీక్షలను నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అసంక్రమిత వ్యాధులు, టిబీ, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధులపై లక్ష్య సాధనకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా ప్రోగ్రాం అధికారిని డాక్టర్ ఉమాదేవితో కలిసి ఆయన దిశా నిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఆస్పిరేషన్ బ్లాక్ సంపూర్ణ అభియాన్ కార్యక్రమం కింద రాబోయే రోజుల్లో లక్ష్యం చేరుకోవాలని సూచించారు. అలాగే టిబి రహిత సమాజ నిర్మాణానికి క్షేత్రస్థాయిలో తెమడ పరీక్షలను నిర్వహించాలని ఆదేశించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలను ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, సబ్ సెంటర్ల పరిధిలో చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో నిర్వహించే వి హెచ్ ఎన్ డి ఎస్ సమావేశాల్లో అంగన్వాడి సిబ్బందితో పాటు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొని కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. మొబైల్ ఎక్స్ రే యూనిట్ ద్వారా టీబీ పరీక్షలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ దేవేందర్, ఎం సి హెచ్ ప్రోగ్రాం అధికారిని డెమో డాక్టర్ శ్రీదేవి, టీబీ, ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ ఉమాదేవి, దిశా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ నీలిమ, సిఎస్ఓ సారయ్య, ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేశ్ , ఎస్ఎస్ కె మేనేజర్ రజిని, టీబీ సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సమయపాలన పాటించాలి

**డాక్టర్ బి రవి రాథోడ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**



మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్, ప్రైమరీ హెల్త్ సెంటర్ తొర్రూరు, దంతాలపల్లి పి ఎస్ సి పరిధిలోని వంతడుపుల సబ్ సెంటర్ ని ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలన పాటించాలని హెచ్చరిస్తూ, సాధారణ ప్రసవాలు పెంచాలని, సిజేరియన్ ప్రసవాలను తగ్గించాలని, మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా చూసుకోవాలని, రేబిస్ వ్యాక్సిన్ ను అందుబాటులో ఉంచుకోవాలని, పేర్కొంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రాలలో అన్నీ ఔషధాలు నిల్వ ఉంచుకోవాలని, పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే చికిత్స తీసుకునేలా ప్రోత్సహించాలని, రక్త హీనత వున్న గర్భిణీ లను గుర్తించి ఐరన్ మాత్రలను వాడించాలని, అసంక్రమిత వ్యాధుల నివారణలో భాగం గా 30 సంవత్సరాలు పై బడిన వారందరిని రక్తపోటు, డయబెటిస్ వ్యాదుల పైన స్క్రీనింగ్ చేసి గుర్తించిన వారికి చికిత్స అందించాలని పేర్కొన్నారు. మానసిక ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా ఉప కేంద్రం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిగా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి, జిల్లా జనరల్ హాస్పిటల్ లోని సైకియాట్రిస్ట్ డాక్టర్ వద్దకు రిఫర్ చేయాలని పేర్కొన్నారు. జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో విధిగా తెమడ పరీక్షలు నిర్వహించి, ఒకవేళ పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స ను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నందన డాక్టర్ మానస డాక్టర్ మీరాజ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్యాసాగర్, డిపిఎంఓ వనాకర్ రెడ్డి, పిహెచ్ఎన్ సుందరి, సూపర్వైజర్స్ రమేష్, జయమని, కమల పాల్గొనడం జరిగింది.

# మేడారం జాతర వివిఐపి రహదారిని "పరిశీలించిన సిఎంఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ"



ములుగు జిల్లా, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): గురువారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వివిఐపి వాహనాలు వచ్చే రహదారిని, వి వి ఐ పి వాహనాల పార్కింగ్ స్థలాన్ని, మేడారం తాత్కాలిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని కె.ఎస్.శ్రీనివాసరాజు ఐఏఎస్ చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సి ఎం ఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్. శ్రీనివాసరాజు అధికారులతో మాట్లాడుతూ జాతర సమయంలో వివిఐపి వాహనాలు వచ్చే మార్గంలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయో వాటి నివారణ చర్యలు ఏ విధంగా తీసుకోవాలనే అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2026 మహా జాతరలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని 2028 జాతరలో సమస్యలు పునరావృతం కాకుండా పకడ్బందీగా ప్రణాళికల సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే జాతరలో భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం ప్రభుత్వం ఇప్పటినుంచే ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తుందని జాతర విజయవంతం చేయడానికి కృషిచేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, ఆర్టీసీ, పంచాయతీ రాజ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఏం పాపం చేశారు

మొదటి పేజీ తరువాయి



భట్టి విక్రమార్క మల్లు ప్రశ్నించారు. గురువారం సాయంత్రం చెన్నై నగరంలో ఉపాధి హామీ పథకం నిబంధనలు మార్పు, ఉపాధి పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర అనంతరం ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధి హామీ పథకంలో మార్పులు చేసి ఆ పథకం కనిపించకుండా చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది, ఈ చట్టంలో మహాత్మా గాంధీని పేరు తొలగించడమే కాదు వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ గ్యారంటీ కల్పించాలన్న ఆత్మను సైతం తొలగించారని డిప్యూటీ సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని కోట్లాదిమంది వ్యవసాయ కార్మికులు ఏం పాపం చేశారని ఉపాధి హామీ పథకంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మార్పులు చేసిందని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. ప్రతి వ్యవసాయ సీజన్లో 50 పైసల కూలీ ధరల పెరుగుదల కోసం దేశవ్యాప్తంగా ఎన్నో ఆందోళనలు, పోలీసు లాఠీచార్జీలు, రక్తపాతం జరిగేవి అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ దారుణమైన పరిస్థితులను పారద్రోలాలన్న మానవీయకోణంతో యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ, నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో దేశంలోని కోట్లాదిమంది వ్యవసాయ కార్మికుల కోసం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని ఈ దేశంలో తీసుకువచ్చారని తెలిపారు. చిన్న రక్తపాతం, ఎలాంటి ఆందోళనలు లేకుండా కూలీలకు 100 రోజుల పని గ్యారంటీ కల్పిస్తూ, ఉపాధి అనేది వ్యవసాయ కార్మికుల హక్కు అని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. ఈ పథకం దేశంలోని కోట్లాది వ్యవసాయ కార్మికుల జీవితాల్లో ఒక నిశ్శబ్ద విప్లవం అని వర్ణించారు. ఈ గొప్ప పథకం వ్యవసాయ కార్మికుల జీవితాలకు ఓ అర్థం తీసుకువచ్చింది, ఉన్న ఊరిలోనే సంపాదిస్తూ ఆత్మగౌరవంతో వ్యవసాయ కూలీలు జీవించేందుకు మహాత్మా గాంధీ ఉపాధి పథకం తోడ్పడిందని తెలిపారు. ఇంతటి గొప్ప పథకాన్ని కనుమరుగు చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి పథకంలో అనేక మార్పులు తీసుకువచ్చింది, చివరకు దేశ ప్రజలు మహాత్మునిగా పిలుచుకునే గాంధీ పేరును సైతం తొలగించిందని తెలిపారు. ఏసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ల పిలుపుమేరకు దేశంలోని అన్ని రాష్ట్రాల పిసిసి కమిటీల ఆధ్వర్యంలో దేశంలోని కోట్లాది వ్యవసాయ కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం 2005 ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించే వరకు వ్యవసాయ కార్మికుల పక్షాన దేశంలోని కోట్లాది కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు వ్యవసాయ కార్మికుల పక్షాన అలుపెరగని పోరాటం చేస్తాయని స్పష్టం చేశారు. సామాన్యునికి ఇబ్బందులు వచ్చినప్పుడు తమిళనాడు ఎల్లప్పుడూ ముందు వరుసలో నిలబడుతుంది ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం తెచ్చిన కొత్త ఉపాధి చట్టంతో వ్యవసాయ కార్మికుల జీవితాల్లో ఇబ్బందులు మొదలయ్యాయి ఇప్పుడు కూడా తమిళనాడు ముందు వరుసలో నిలబడి వ్యవసాయ కార్మికుల పక్షాన నిలబడటం అభినందనీయం అన్నారు. ఈరోజు చెన్నై నగరంలో జరుగుతున్న భారీ ర్యాలీని చూస్తే తనకు కొన్ని విషయాలు గుర్తుకు వస్తున్నాయని వివరించారు. ఈ దేశ స్వతంత్రం కోసం మహాత్మా గాంధీ 1915లో ఆయన తన న్యాయవాద వృత్తిని వదిలి దేశానికి వచ్చారని గుర్తు చేశారు. అధికారం కోసమో? ఇతర వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆయన ఈ దేశానికి రాలేదని తెలిపారు. తన సహచరులతో కలిసి దేశ స్వాతంత్రం కోసం గొప్ప పోరాటం నిర్వహించాలని పట్టుదలతో న్యాయవాద వృత్తిని వదిలేసి దక్షిణ ఆఫ్రికా నుంచి వచ్చారని తెలిపారు. దారుణమైన బ్రిటిష్ పాలన నుంచి దేశ ప్రజలను విముక్తి కల్పించడానికి మహాత్మా గాంధీ సహాయ నిరాకరణ, దండి మార్చ్, ఉప్పు సత్యాగ్రహం, సంపూర్ణ స్వరాజ్యం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో ఆయనతోపాటు అనేకమంది సీనియర్ నాయకులు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. వారి అద్భుతమైన, సాహసోపేతమైన పోరాటం మూలంగా మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధించడమే కాదు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన అద్భుతమైన రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఈరోజు భారతదేశ కీర్తిని పొందింది అంటే బలమైన రాజ్యాంగమే కారణమని తెలిపారు. 1915 నుంచి 1947 వరకు మహాత్మా గాంధీ నాయకత్వంలో ఈ దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు జరిగాయి అయినప్పటికీ బలమైన బ్రిటిష్ సామ్రాజ్యం గాంధీజీని ముట్టుకునే సాహసం కూడా చేయలేక పోయిందని తెలిపారు. దురదృష్టం ఏంటంటే స్వాతంత్రం సిద్ధించిన ఆరు నెలల్లోనే మన దేశానికి చెందిన మత శక్తులు మహాత్మా గాంధీని పట్టపగలు తుపాకీ గుళ్ళతో కాల్చి చంపాయి అన్నారు. బలమైన సామ్రాజ్యవాద బ్రిటిష్ ప్రభుత్వం గాంధీని ముట్టుకోలేకపోయింది కానీ మన దేశానికి చెందిన మతవాద శక్తులు మనమంతా మహాత్ముడిగా పిలుచుకునే గాంధీజీనీ చంపేశాయి అన్నారు. గాంధీజీ మనకు స్వేచ్ఛను ఇచ్చారు, పెరియార్ ఆత్మగౌరవాన్ని ఇచ్చారు, కామరాజు నిజాయితీని ఇచ్చారు, అన్నా దురై మనకు గౌరవాన్ని ఇచ్చారు ఈ వరసత్వానికి తగిన భవిష్యత్తు ను మన బిడ్డలకు ఇవ్వాలి అదే కాంగ్రెస్ లక్ష్యం, నైతిక కర్తవ్యం, చారిత్రాత్మక బాధ్యత అని డిప్యూటీ సీఎం తెలిపారు.

# డీజీపీ నియామకంపై సుప్రీంకోర్టు డెడ్‌లైన్



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): నాలుగు వారాల్లో తెలంగాణ డీజీపీ నియామకంపై తేల్చాలని యూపీఎస్సీని సుప్రీంకోర్టు ఆదేశించింది. తెలంగాణ డీజీపీ నియామకంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. నాలుగు వారాల్లో డీజీపీ నియామకంపై యూపీఎస్సీ తగిన సిఫార్సులు చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. అధికారుల యోగ్యత ఆధారంగా సిఫారసులు చేయాలన్న ధర్మాసనం సకాలంలో యూపీఎస్సీకి ప్రతిపాదిత డీజీపీ పేర్లను పంపడంలో తెలంగాణ సహా అనేక రాష్ట్రాలు ఆలస్యం చేస్తున్నాయని వ్యాఖ్యానించింది.

ఈ ఆలస్యం వల్ల మెరిట్ ఉన్న అధికారులకు అన్యాయం జరుగుతుందన్న సుప్రీంకోర్టు యాక్టింగ్ డీజీపీ పేరుతో రెగ్యులర్ డీజీపీని నియమించడం లేదని పేర్కొంది. రాష్ట్రాలు ప్రతిపాదనలు ఆలస్యం చేస్తే త్వరగా ప్రతిపాదనలు పంపాలని అన్ని రాష్ట్రాలకు యూపీఎస్సీ లేఖలు రాయాలి. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదనలు సకాలంలో పంపకపోతే కమిషన్ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించకపోతే తగిన పరిణామాలను ఎదుర్కోక తప్పదు అని సుప్రీంకోర్టు హెచ్చరించింది.

# సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం

## సైబర్ సారథి పోస్టర్ ఆవిష్కరణ

## డిజిటల్ రక్షణే లక్ష్యం

## హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన షీల్డ్ 2.0 సదస్సు



హైదరాబాద్, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): సైబర్ నేరాల నియంత్రణ, కట్టడే లక్ష్యంగా గురువారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో షీల్డ్ 2.0 సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సీఎస్ కె.రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి హాజరయ్యారు. బాధితులకు రక్షణ–డిజిటల్ భవిష్యత్తుకు భద్రత అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో సైబర్ సారథి పోస్టర్ ను సీఎస్, డీజీపీ విడుదల చేశారు. సైబర్ రంగంలో వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశగా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 2025 షీల్డ్ విశేషాలు, 2026 లక్ష్యాలకు సంబంధించి ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు. ఈ సదస్సులో భాగంగా ఏఐ ఆధారిత పోలీస్ వ్యవస్థపై తమిళనాడు, పంజాబ్ ఐపీఎస్ అధికారులతో ప్రత్యేక చర్చ నిర్వహించబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, పరిశ్రమల అధినేతలు, విద్యావేత్తలు, దేశవ్యాప్తంగా ఉన్న సైబర్ భద్రతా నిపుణులు పాల్గొన్నారు.

### 421 మంది అరెస్టు:

'షీల్డ్ 2025' కారణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ప్రారంభమైందని పోలీసు శాఖ తెలిపింది. ఆన్‌లైన్ చైల్డ్ సెక్సువల్ అబ్యూస్ మెటీరియల్ పిల్లలపై లైంగిక దుర్వినియోగ సామగ్రిను ఎదుర్కోవడంలో సీపీయూ ఏర్పాటు తర్వాత గణనీయమైన ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. గతంలో సుమారు 50,400 టిప్‌లైన్‌ల ద్వారా 37 కేసులు నమోదు చేసి 36 అరెస్టులు జరగగా, సీపీయూ ఏర్పాటు తర్వాత 1,20,563కు పైగా టిప్‌లైన్‌లను ప్రాసెస్ చేసి 866 కేసులు నమోదు చేసి 421 మందిని అరెస్టు చేశారు. ఇది మరింత సమన్వయంతో కూడిన మరియు టెక్నాలజీ ఆధారిత ప్రతిస్పందనను ప్రతిబింబిస్తుందని తెలిపారు.

### సైబర్ భద్రతను అంతర్భాగంగా చేయాలి:

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ పాలన, ప్రజా సేవలు, కీలక మౌలిక సదుపాయాలపై ప్రభావం చూపే సైబర్ ప్రమాదాలను ఎదుర్కోవడానికి బలమైన విధానపరమైన సమన్వయం అవసరమని పేర్కొన్నారు.

పరిపాలనా సంసిద్ధత, శాఖల మధ్య సమన్వయంతో సమర్థవంతమైన, సకాలంలో చర్యలు తీసుకోగలమని చెప్పారు. అన్ని స్థాయిల పరిపాలనలో సైబర్ భద్రతను అంతర్భాగంగా చేయాలని సూచించారు. డీజీపీ బి.శివధర్ రెడ్డి సైబర్ నేరాలను ఎదుర్కోవడంలో లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ఎదుర్కొంటున్న సవాళ్లు, వేగంగా మారుతున్న నేర పద్ధతులు మరియు పెరుగుతున్న కేసుల సంఖ్యపై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సైబర్ క్రైమ్ దర్యాప్తు, స్పందన, అమలు సామర్థ్యాలను బలోపేతం చేయడానికి ఆధునిక దర్యాప్తు సాంకేతికతలు, ప్రత్యేక శిక్షణ మరియు సమన్వయ విధానాల అవసరాన్ని ఆయన వివరించారు.

# రికార్డు స్థాయి దిశగా.. మేడారం ఆదాయం



హనుమకొండ, ఫిబ్రవరి 05 (తీన్మార్ న్యూస్): మేడారం మహా జాతర ముగిసిన అనంతరం.. భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు ప్రక్రియ హనుమకొండలో అత్యంత పారదర్శకంగా సాగుతోంది. రాష్ట్ర కొండా సురేఖ ఈ లెక్కింపు ప్రక్రియను అధికారికంగా ప్రారంభించారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర కావడంతో.. భక్తులు తమ మొక్కులను భారీగా చెల్లించుకున్నారు. మొత్తం 828 హుండీలను ఈ కేంద్రానికి తరలించి.. పటిష్టమైన భద్రత నడుమ లెక్కింపు చేపడుతున్నారు. ఎండోమెంట్ సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు కలిపి మొత్తం 400 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పారదర్శకత కోసం లెక్కింపు కేంద్రం మొత్తం సీసీ కెమెరాల నిఘాలో ఉంది. లెక్కింపు కేంద్రం పరిసరాల్లో పోలీసులు భారీ ఆంక్షలు విధించారు. అనధికార వ్యక్తులకు ప్రవేశం నిరాకరిస్తూ కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. లెక్కింపు ప్రారంభమైన మొదటి రోజు అధికారుల బృందం వేగంగా పని చేసి 125 హుండీల లెక్కింపును పూర్తి చేసింది. మొదటి రోజే దాదాపు రూ. 2,49,65,000 నగదు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. లెక్కించిన నగదును ఎప్పటికప్పుడు దేవాదాయ శాఖ అధికారులు బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తున్నారు. హుండీలలో కేవలం దేశీయ కరెన్సీ మాత్రమే కాకుండా.. విదేశాలలో ఉంటున్న భక్తులు సమర్పించిన విదేశీ కరెన్సీ కూడా లభ్యమవుతోంది. మొత్తం 828 హుండీలలో ఇంకా 703 హుండీలు లెక్కించాల్సి ఉంది. ఈ లెక్కింపు ప్రక్రియ పూర్తి కావడానికి దాదాపు రెండు వారాల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. జాతర ఆదాయం గతంతో పోలిస్తే ఈసారి గణనీయంగా పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# జాబ్ క్యాలెండర్ లేదు కానీ.. నెలకు ఒక 'స్కామ్ క్యాలెండర్' ఇచ్చారు

మొదటి పేజీ తరువాయి

అమలు చేస్తున్నారని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు కానీ స్కాం క్యాలెండర్ మాత్రం ఇచ్చారని ప్రతినెలా ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి, నెలకు ఒక స్కామ్ చేశారని ఆరోపించారు. జనవరిలో సివిల్ సప్లైస్ స్కాం, ఫిబ్రవరిలో ఎన్టీపీసీ ఫ్లై యాష్ స్కాం, మార్చిలో సాండ్ స్కాం, ఏప్రిల్‌లో ఆర్టీసీ స్కాం, మేలో బామ్మర్దికిచ్చిన అమృత్ టెండర్ల స్కాం, జూన్‌లో ఫోర్త్ సిటీ స్కాం, జూలైలో లగచర్ల, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ల్యాండ్ స్కాం, ఆగస్టులో పీజీ మెడికల్ సీట్ల స్కాం, సెప్టెంబర్‌లో హిల్ట్ పి ఇండస్ట్రియల్ స్కాం, అక్టోబర్‌లో పవర్ స్కామ్, నవంబర్‌లో సింగరేణి స్కాం, డిసెంబర్‌లో సీఎం, కేఎల్ఎస్ఆర్ స్కాం అమలు చేశారని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలకు దిక్కులేదు కానీ, రేవంత్ పాలనలో నెలకొక స్కాం మాత్రం పక్కాగా జరిగిందన్నారు.

### సభ్యసమాజం ఛీ కొడుతున్నది

అమెరికా పర్యటన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే చాలా ఆవేదన కలుగుతున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు ఉండొచ్చు కానీ సీఎం హోదాలో మాట్లాడుతున్న వికృత భాషను చూసి సభ్య సమాజం ఛీకొడుతున్నదని అన్నారు. రాజకీయాల్లో విలువలు కాపాడాల్సిన బాధ్యతలో ఉన్న వ్యక్తే ఇలా చిల్లర మాటలు మాట్లాడటం దారుణమన్నారు. కేసీఆర్ లేని తెలంగాణ ఉందా? ఈ విషయం రాష్ట్రంలో ఎవరిని అడిగినా చెప్తారు అని కేసీఆర్‌ను జాతిపిత అన్నందుకు రేవంత్ కడుపులో ఉన్న విషమంతా కక్కుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ సాధించిన వ్యక్తిగా, ప్రజల ఆకాంక్షను నిజం చేసిన జాతిపితగా పిలుచుకుంటారని తెలిపారు. రేవంత్‌రెడ్డి కంటే తాము పరుష పదజాలంతో, బూతులతో సమాధానం చెప్పగలమని కానీ బాధ్యత గల శాసనసభ్యులుగా, పౌరులుగా సంస్కారం ఉండడంతో దిగజారి మాట్లాడటం లేదన్నారు. ప్రతి ముఖ్యమంత్రికి ఆ రాష్ట్ర చరిత్రలో ఒక పేజీ ఉంటుందని కానీ రేవంత్‌రెడ్డి మాత్రం తెలంగాణ చరిత్రలో బూతుల సీఎంగా నిలిచిపోతారని విమర్శించారు.




### రేవంత్‌రెడ్డి ఏనాడూ ఉద్యమంలో లేడు

రెండున్నర సంవత్సరాల పాలనలో ఆయన చేసింది ఏమీ లేదని రాష్ట్రంలో తెచ్చిన మార్పు అంతకంటే లేదని అన్నారు. తన పాలనపై తనకే సంతృప్తి లేక, తన చేతగానితనాన్ని, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బూతు భాషను ఎంచుకున్నారని ఆరోపించారు. ముఖ్యంగా తెలంగాణ మేధావులు స్పందించాలని మేధావుల మౌనం దేశానికి, రాష్ట్రానికి ప్రమాదమని తెలిపారు. పాలనను గాలికి వదిలి బూతులతో కాలం వెళ్లదీస్తున్న రేవంత్‌రెడ్డి తీరును ఖండించాలన్నారు. ఈ సీఎం తెలంగాణ ఉద్యమ చరిత్రను, తెలంగాణ ఔన్నత్యాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని ఇది తెలంగాణ ఆత్మగౌరవంపై చేస్తున్న దాడి అని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ఏనాడూ ఉద్యమంలో లేడని, ఏనాడూ జై తెలంగాణ అనలేదని పైగా ఉద్యమాన్ని మలినం చేసే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. మీరు గెలిపించిన ఎమ్మెల్యే ఏ రకంగా అదుపుతప్పి మాట్లాడుతున్నారో కొడంగల్ ప్రజలు సైతం ఆలోచించాలని సూచించారు. గురుకులాల్లో పాముకాట్లతో, కరెంట్ షాక్‌లతో, కల్తీ ఆహారంతో పిల్లల ప్రాణాలు పోతుంటే ఏరోజైనా స్పందించారా? అని ప్రశ్నించారు. విద్యా కమిషన్ ఇచ్చిన రిపోర్టు గురించి ఆలోచన చేశారా? అని అన్నారు. ఇవేవీ మాట్లాడని సీఎం.. కేవలం కేసీఆర్ త్యాగాన్ని, కృషిని తక్కువ చేసి చూపించే ప్రయత్నం మాత్రమే చేస్తారని పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజల దౌర్భాగ్యమన్నారు.

### కుంభకోణాలను ప్రశ్నిస్తే తిట్ల దండకం

సీఎం కుంభకోణాల గురించి తాము ప్రశ్నిస్తే వాటిని కప్పిపుచ్చుకోవడానికి తిట్ల దండకం అందుకుంటున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. స్కీములు అడిగితే డైవర్షన్, హామీలు అడిగితే డైవర్షన్ చేస్తున్నారని ఇలా ప్రతిసారి చేస్తానంటే ప్రజలే సీఎం పదవి నుండి డైవర్షన్ చేస్తారు బిడ్డ జాగ్రత్త అని హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్బీసీ ఒక్క కిలోమీటర్ కూడా తవ్వలేదని పచ్చి అబద్ధాలు మాట్లాడారని తాము 11.5 కి.మీ. పనులు పూర్తి చేశామని చెప్పారు. నల్గొండ ఫ్లోరైడ్ పాపానికి కారణం కాంగ్రెస్ కాదా? అని ప్రశ్నించారు. నల్గొండ పట్టణాన్ని రూ.1,000 కోట్లతో అభివృద్ధి చేసింది కేసీఆర్ అని తెలిపారు. దావోస్ వెళ్లి వచ్చినా ఎన్ని పెట్టుబడులు తెచ్చారో, ఎన్ని ఉద్యోగాలు వస్తాయో రేవంత్‌రెడ్డి చెప్పలేదని ఆరోపించారు.

### వేములవాడ రాజన్న మీద ఒట్టేసి చెప్పు

కనీసం ప్రెస్‌మీట్ సైతం పెట్టలేదన్నారు. రేవంత్‌రెడ్డి తన కుర్చీని కాపాడుకోవడం కోసం బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకున్నారని మహబూబ్‌నగర్ ఎంపీ సీటును బీజేపీకి బహుమానంగా ఇచ్చింది రేవంత్ కాదా అని నిలదీశారు. ముఖ్యమంత్రిగా వచ్చిన మెజారిటీ, ఎంపీ ఎన్నికల్లో ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బీజేపీ జాతీయ నాయకులు వచ్చి ఆర్ఆర్ టాక్స్ అని అవినీతి గురించి మాట్లాడతారు తప్ప, ఎలాంటి ఎంక్వైరీ చేయరని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్–బీజేపీల చీకటి ఒప్పందానికి నిదర్శనం కాదా అని నిలదీశారు. అదే చొప్పదం డిలో ఎక్కడికి రమ్మంటావో చెప్పు లేదా కొడంగల్‌కి రమ్మంటావా చెప్పు ఎక్కడ పూర్తి రుణమాఫీ చేశావో చూపించు రేవంత్‌రెడ్డి అని సవాల్ విసిరారు.

# ఈ అలవాట్లు మీకు ఉన్నాయా..

## అయితే మీ కిడ్నీల ఆరోగ్యం దెబ్బ తింటుంది జాగ్రత్త..!



మనం తీసుకునే ఆహారంపైనే మన శరీర ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకున్నప్పుడే శరీరంలోని అవయవాలతో సహా మొత్తం శరీరానికి మేలు కలుగుతుంది. అనారోగ్యకరమైన ఆహారం శరీరంలోని అవయవాలకు హానిని కలిగిస్తుంది. మనం తీసుకునే ఆహారం మూత్రపిండాల ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. మూత్రపిండాలు రక్తాన్ని శుద్ధి చేసి అందులో ఉండే విష పదార్థాలను బటయకు పంపిస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం దెబ్బతింటే మొత్తం శరీర ఆరోగ్యం దెబ్బతింటుంది. మనం తీసుకునే ఆహారాలు కొన్ని మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగించడంతో పాటు మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మూత్రపిండాల సమస్యలు తలెత్తుతాయి. మూత్రపిండాల ఆరోగ్యానికి హానిని కలిగించే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### జంక్ ఫుడ్స్, ప్రాసెస్డ్ ఫుడ్స్..

జంక్‌ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి ఎక్కువగా పడుతుంది. వీటిలో ఉప్పుతో పాటు ప్రిజర్వేటివ్స్ ఉంటాయి. ఇవి మూత్రపిండాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. ఫ్రెంచ్ ఫ్రైస్, ప్యాక్ చేసిన ఆహారాలు, పిజ్జా వంటివి మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని వైద్యులు చెబుతున్నారు. అలాగే మాంసంలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రోటీన్ మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచుతుంది. మాంసాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్రపిండాల పనితీరు తగ్గుతుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా తయారవుతుంది. ఇది మూత్రపిండాల వైఫల్యానికి దారి తీస్తుంది. కనుక మాంసాన్ని కూడా తక్కువగా తీసుకోవాలి. అదే విధంగా చక్కెర పానీయాలు, తీపి ఆహారాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడా మూత్రపిండాల ఆరోగ్యం దెబ్బతింటుంది. తీపి పదార్థాలు రక్తంలో చక్కెరను పెంచుతాయి. రక్తంలో ఎక్కువగా ఉండే చక్కెర స్థాయిలు మూత్రపిండాలకు హానిని కలిగిస్తాయి.

### పండ్లు, కూరగాయలు..

వీటితో పాటు మనలో చాలా మంది సాసేజ్‌లు, బేకన్, ప్యాక్ చేసిన మాంసం, ప్రాసెస్ చేసిన, డీప్ ఫ్రై ఆహారాలను ఎక్కువగా తీసుకుంటున్నారు. ఇవి మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు బీపీ, ఊబకాయం వంటి ఇతర అనారోగ్య సమస్యలకు కూడా కారణమవుతాయి. ఇవన్నీకూడా మూత్రపిండాల ఆరోగ్యానికి హానికరం. కనుక ఈ ఆహారాలను తీసుకోవడం చాలా వరకు తగ్గించాలని వైద్యులు చెబుతున్నారు. ఈ ఆహారాలకు బదులుగా మూత్రపిండాలకు మేలు చేసే ఆహారాలను తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పండ్లు, కూరగాయలు వంటి వాటిని తీసుకోవాలి. సమతుల్యమైన ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకునే ప్రయత్నం చేయాలి. రోజూ 8 నుండి 10 గ్లాసుల నీటిని తాగాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. శరీర బరువు అదుపులో ఉంచుకోవాలి. రక్తపోటు, డయాబెటిస్ వంటి వ్యాధులు అదుపులో ఉండేలా జాగ్రత్త వహించాలి. దీని వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి ఎక్కువగా పడకుండా ఉంటుంది. మూత్రపిండాలకు సంబంధించిన పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. ఈ విధంగా సరైన ఆహారం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, మూత్రపిండాలకు సంబంధించిన అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# చిలగడదుంపలను ఇలా తింటున్నారా..?

## అయితే షుగర్ లెవల్స్ పెరుగుతాయి జాగ్రత్త..!



మన ఆరోగ్యానికి మేలు చేసే దుంప జాతి ఆహారాల్లో చిలగడదుంపలు కూడా ఒకటి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి సహజంగానే తీపి రుచిని కలిగి ఉంటాయి. వీటిలో విటమిన్ ఎ, విటమిన్ సి, మాంగనీస్ వంటి పోషకాలతో పాటు ఫైబర్ కూడా అధికంగా ఉంటుంది. చిలగడదుంపలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వీటిని కాల్చుకుని, వేయించి, ఉడికించి అనేక రకాలుగా ఆహారంగా తీసుకుంటూ ఉంటారు. అయితే వీటిని వండే విధానమే రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందని నిపుణులు తెలియజేస్తున్నారు. వాటిని ఎక్కువగా ప్రాసెసింగ్ చేయడంతో పాటు కొన్ని వంట పద్దతుల కారణంగా చిలగడదుంపల గ్లైసెమిక్ ఇండెక్స్ పెరుగుతుందని అలాంటి సమయంలో వాటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని నిపుణులు సూచిస్తున్నారు.

### వేయిస్తే చక్కెరతో సమానం..

చిలగడదుంపను వండే విధానం గ్లైసెమిక్ ఇండెక్స్ ను ఏవిధంగా ప్రభావితం చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. చిలగడదుంపను కాల్చి వంట చేస్తూ ఉంటారు. తొక్క తీసి కాల్చడం వల్ల దీని గ్లైసెమిక్ ఇండెక్స్ 94 వరకు చేరుకుంటుంది. తద్వారా ఇవి అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాల్లో చేరిపోతాయి. కాల్చిన చిలగడదుంపలతో పాటు తెల్లబియ్యం, బంగాళాదుంపలు వంటి వాటిని కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు మరింత పెరుగుతాయి. కాల్చిన చిలగడదుంపలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ షుగర్ వ్యాధి గ్రస్తులు వీటిని కాల్చి తీసుకోకపోవడమే మంచిది. అలాగే చిలగడదుంపలను వేయించడం కూడా మంచిది కాదు. వేయించడం వల్ల వాటిలో ఉండే స్టార్చ్ నిర్మాణం మారుతుంది. వేయించడం వల్ల ఇవి చక్కెరతో సమానంగా మారిపోతాయి. అంతేకాకుండా వేయించడం వల్ల నూనె కారణంగా వచ్చే అధిక క్యాలరీలు కూడా శరీరంలోకి వెళ్తాయి. దీంతో ఆరోగ్యప్రయోజనాలు తగ్గుతాయి. రక్తంలో చక్కెర, బరువు పెరిగే అంశాలను దృష్టిలో ఉంచుకుని వీటిని వేయించి తీసుకోకపోవడమే మంచిది.

### ఉడికించి తినడం మంచిది..

చిలగడదుంపలను ఉడికించి తీసుకోవడం అన్నింటి కంటే మంచి పద్దతని నిపుణులు చెబుతున్నారు. ఉడికించడం వల్ల చిలగడదుంపలు సాధారణం నుండి మధ్యస్థ గ్లైసెమిక్ సూచికలోకి వస్తాయి. ఇవి గ్లూకోజ్ స్థాయిలను కూడా ఎక్కువగా ప్రభావితం చేయవు. ఎక్కువ సమయం ఉడికించడం వల్ల వాటి స్టార్చ్ నిర్మాణంలో మార్పులు వస్తాయి. అలాగే ఉడికించడం వల్ల ఇవి నెమ్మదిగా జీర్ణమవుతాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. కనుక షుగర్ వ్యాధి గ్రస్తులతో పాటు ఇతరులు కూడా వీటిని ఉడికించి తీసుకోవడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు.

అలాగే వీటిని బేక్ చేసి కూడా తీసుకోవచ్చు. బేక్ చేయడం వల్ల ఇవి మధ్యస్థ గ్లైసెమిక్ సూచికలోకి వస్తాయి. వీటిని ఫైబర్ అధికంగా ఉండే కూరగాయలు లేదా ప్రోటీన్ తో కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చిలగడదుంపలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి వీటిని వండే విధానంలో వచ్చే తేడాల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయని వైద్యులు చెబుతున్నారు. చిలగడదుంపలను కాల్చి, వేయించి తీసుకోవడానికి బదులుగా ఉడికించి, బేక్ చేసి తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి మరింత మేలు కలుగుతుందని వారు సూచిస్తున్నారు.


# నిద్రకు అరోమా థెరపీ



సోషల్ మీడియాలో రోజుకో ట్రెండ్‌ను వైరల్ చేస్తుంటారు. ఫలితాలు ఎలా ఉన్నా.. చాలామంది దాన్ని ఫాలో అవుతుంటారు. ప్రస్తుతం.. 'నిమ్మకాయ-ఉప్పు' కాంబినేషన్‌లో.. ఓ సరికొత్త అరోమా థెరపీ నెట్టింట తెగ ప్రచారంలో ఉన్నది. ఓ నిమ్మపండును కోసి, దానిపై కాస్తంత ఉప్పు చల్లి.. బెడ్ పక్కన పెట్టుకోవడం చాలామందికి రివాజుగా మారింది. ఈ థెరపీ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఇన్‌ఫ్లూయెన్సర్లూ చెబుతున్నారు. గాలిలోని బ్యాక్టీరియాను నిమ్మకాయ పీల్చుకుని.. గాలిని శుద్ధి చేస్తుందని చెబుతున్నారు.

నిమ్మకాయలోని 'లిమోనిన్' అనే పదార్థం.. మంచి సువాసనను అందిస్తుంది. రాత్రంతా ఈ సిట్రస్ వాసనను పీల్చడం వల్ల మనసుకు ప్రశాంతత లభిస్తుంది. ఒత్తిడి తగ్గి.. కంటినిండా నిద్ర పట్టే అవకాశం ఉంటుంది. జలుబు, సైనస్ ఉన్నప్పుడు.. ముక్కులు పట్టేస్తాయి. అదే నిమ్మ వాసన పీల్చడం వల్ల శ్వాస తీసుకోవడం తేలికగా అవుతుంది. అంతేకాకుండా, రాత్రంతా నిమ్మకాయ వాసన పీల్చడం వల్ల బీపీ కూడా తగ్గుతుందట. ఇక నిమ్మకాయ వాసన.. దోమలు, ఈగలు వంటి కీటకాలను దూరం కొడుతుంది. దాంతో దోమల బాధ తప్పుతుంది కూడా!

# ఇకపై గూగుల్ ఏఐ మీకు వచ్చే వ్యాధులను ఇలా చెప్పేస్తుంది..!



జన్యు పరిశోధన రంగంలో మరో కీలక అడుగు ముందుకు పడింది. గూగుల్ డీప్‌మైండ్ శాస్త్రవేత్తల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కొత్త కృత్రిమ మేథస్సు సాధనం ఆల్ఫా జీనోమ్ ను విడుదల చేసింది. వ్యాధులకు కారణమయ్యే జన్యు మార్పులను గుర్తించడం, కొత్త చికిత్సల అభివృద్ధికి దోహదపడటం ఈ సాధన ప్రధాన లక్ష్యం. ఆల్ఫా జీనోమ్ ఒకేసారి దాదాపు పది లక్షల డీఎన్ఏ అక్షరాలను విశ్లేషించగల సామర్థ్యం కలిగి ఉంది. జన్యు మార్పులు జీన్‌ల పనితీరుపై ఎలా ప్రభావం చూపుతున్నాయి, ఏ కణాల్లో అవి క్రియాశీలకంగా మారుతున్నాయి, ఎంత స్థాయిలో పని చేస్తున్నాయనే అంశాలను ఇది అంచనా వేస్తుంది. హృద్రోగాలు, ఆటో ఇమ్యూన్ సమస్యలు, మానసిక ఆరోగ్య రుగ్మతలు, అనేక రకాల క్యాన్సర్లు వంటి సాధారణ వంశపారంపర్య వ్యాధులు ప్రోటీన్ తయారీ జీన్‌ల మార్పుల వల్ల కాకుండా, జీన్‌ల నియంత్రణలో వచ్చే మార్పుల వల్లే ఏర్పడుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే ఏ మార్పు అసలు కారణమో గుర్తించడం ఇప్పటివరకు పెద్ద సవాలుగా మారింది.

### మానవ, ఎలుకల జన్యు డేటాతో శిక్షణ..

ఈ సందర్భంగా డీప్‌మైండ్ పరిశోధకురాలు నటాషా లాటిషేవా మాట్లాడుతూ జీనోమ్ ఎలా పనిచేస్తుందో లోతుగా అర్థం చేసుకోవడానికి, జీవనాన్ని నియంత్రించే జీవ శాస్త్ర కోడ్‌పై పరిశోధనను వేగవంతం చేయడమే మా లక్ష్యం.. అని పేర్కొన్నారు. మనిషి జీనోమ్‌లో దాదాపు మూడు బిలియన్ల డీఎన్ఏ అక్షర జంటలు ఉంటాయి. ఇందులో కేవలం రెండు శాతం మాత్రమే ప్రోటీన్ల తయారీకి నేరుగా ఉపయోగపడతాయి. మిగతా భాగం జీన్‌లు ఎప్పుడు, ఎక్కడ, ఎంత మేరకు పని చేయాలో నియంత్రించే కీలక పాత్ర పోషిస్తాయి. ప్రజలకు అందుబాటులో ఉన్న మానవ, ఎలుకల జన్యు డేటాతో ఆల్ఫా జీనోమ్‌కు శిక్షణ ఇచ్చారు. దీని ద్వారా మెదడు, కాలేయం వంటి వివిధ అవయవాల్లో జన్యు మార్పులు జీవ ప్రక్రియలపై చూపే ప్రభావాన్ని అంచనా వేయగలుగుతోంది. ఈ సాధనం క్యాన్సర్‌తో పాటు ఇతర వ్యాధులకు సంబంధించిన కీలక జన్యు ప్రాంతాలను గుర్తించడంలో ఉపయోగపడుతుందని పరిశోధకులు భావిస్తున్నారు. అలాగే నిర్దిష్ట కణాల్లో మాత్రమే జీన్‌లు క్రియాశీలకంగా మారేలా డీఎన్ఏ క్రమాలను రూపకల్పన చేయడంలో సహాయపడుతూ, జీన్ థెరపీ అభివృద్ధికి కూడా దోహదపడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. స్వతంత్ర నిపుణులు దీనిని జన్యు శాస్త్రంలో ఒక గొప్ప ముందడుగుగా అభివర్ణించినప్పటికీ, ప్రయోగశాల పరీక్షలకు పూర్తిస్థాయి ప్రత్యామ్నాయంగా మారేందుకు ఇంకా మరింత పరిశోధన అవసరమని సూచిస్తున్నారు.

# ఆర్‌సీబీ అద్వితీయం

## ఫైనల్‌లో ఢిల్లీపై ఘనవిజయం
## క్యాపిటల్స్‌కు నాలుగో సారీ
## మంధాన, వోల్ మెరుపులు



వడోదర: మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ టైటిల్‌ను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కైవసం చేసుకుంది. 2024లో విజేతగా నిలిచినా నిరుడు దారుణ ప్రదర్శనతో నాలుగో స్థానంతో సరిపెట్టుకున్న ఆ జట్టు.. ఈసారి మాత్రం పట్టు విడువలేదు. ఆరంభం నుంచే చాంపియన్ ఆటతో ఆకట్టుకున్న ఆర్‌సీబీ.. ఫైనల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు షాకిచ్చి టోర్నీలో రెండో టైటిల్‌ను దక్కించుకుంది. వరుసగా ఐదు మ్యాచ్‌లు గెలిచి అందరికంటే ముందే ఫైనల్‌కు చేరిన బెంగళూరు.. అంతిమ పోరులో బంతితో విఫలమైనా బ్యాట్‌తో రెచ్చిపోయింది. ఢిల్లీ నిర్దేశించిన రికార్డు లక్ష్య ఛేదనలో స్మృతి మంధాన కెప్టెన్సీ ఇన్నింగ్స్‌కు తోడు జార్జియా వోల్ మెరుపులతో ఆ జట్టు.. రెండు బంతులుండగానే ఊదేసింది. ఇక వరుసగా నాలుగుసార్లు ఫైనల్ చేరి ఈసారైనా కప్పు కలను నెరవేర్చుకోవాలనుకున్న ఢిల్లీ క్యాపిటల్స్‌కు నాలుగో 'సారీ' నిరాశే ఎదురైంది.

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) నాలుగో సీజన్ టైటిల్‌ను మాజీ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) కైవసం చేసుకుంది. గురువారం వడోదరలో జరిగిన ఫైనల్‌లో ఆ జట్టు.. ఢిల్లీ క్యాపిటల్స్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించి ఈ టోర్నీలో రెండో టైటిల్‌ను ఎగురేసుకుపోయింది. వరుసగా నాలుగుసార్లు ఫైనల్ చేరిన ఢిల్లీకి ఈసారీ భంగపాటు తప్పలేదు. క్యాపిటల్స్ నిర్దేశించిన 204 పరుగుల ఛేదనను బెంగళూరు.. 19.4 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. కెప్టెన్ స్మృతి మంధాన (41 బంతుల్లో 87, 12 ఫోర్లు, 3 సిక్స్‌లు), జార్జియా వోల్ (54 బంతుల్లో 79, 14 ఫోర్లు) రెండో వికెట్‌కు రికార్డు భాగస్వామ్యంతో క్యాపిటల్స్‌కు మరోసారి నిరాశ తప్పలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన క్యాపిటల్స్.. బ్యాటర్లంతా సమిష్టిగా రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లే కోల్పోయి 203 పరుగుల భారీ స్కోరుచేసింది. జెమీమా రోడ్రిగ్స్ (37 బంతుల్లో 57, 8 ఫోర్లు) కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడగా లారా వోల్వార్ట్ (25 బంతుల్లో 44, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), చినెల్లె హెన్రీ (15 బంతుల్లో 35లి, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు.

### మంధాన, వోల్ మెరుపులు

భారీ లక్ష్యఛేదనలో రెండో ఓవర్‌లో 9 పరుగుల వద్దే ప్రమాదకర గ్రేస్ హారీస్ (9) వికెట్‌ను కోల్పోయినా బెంగళూరు వెనక్కి తగ్గలేదు. వోల్‌తో కలిసి మంధాన ధనాధన్ ఆటతో రెచ్చిపోయింది. ఇద్దరూ ఓవర్‌కు రెండు బౌండరీలకు తగ్గకుండా దంచడంతో పవర్ ప్లే ముగిసేసరికి బెంగళూరు 59/1 స్కోరు చేసింది. క్రీజులో కుదురుకున్నాక ఈ ద్వయం ఆ తర్వాత మరింత జోరు పెంచింది. నందని, శ్రీ చరణి వరుస ఓవర్లలో స్మృతి సిక్స్‌లు కొట్టింది. ఇదే క్రమంలో 37 బంతుల్లో వోల్, 23 బంతుల్లో మంధాన అర్ధ శతకాలు పూర్తయ్యాయి. ఇన్నింగ్స్‌ను పూర్తిగా తమ నియంత్రణలోకి తెచ్చుకున్నాక ఈ జోడీ ఓవర్‌కు పది పరుగులకు తగ్గకుండా బాదడంతో బెంగళూరు లక్ష్యానికి చేరువైంది. గెలుపు దిశగా సాగుతున్న ఈ జోడీని ఎట్టకేలకు మిన్ను మణి 17వ ఓవర్లో వోల్‌ను ఔట్ చేయడంతో 165 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. వోల్ నిష్క్రమించినా అప్పటికే ఆర్‌సీబీ విజయం ఖాయమైంది. స్వల్ప వ్యవధిలో రిచా ఘోష్ (6), మంధాన నిష్క్రమించినా రాధా (12లి), క్లైర్ (7లి) లాంఛనాన్ని పూర్తిచేశారు.

### బాధ్యతగా బాదినా..

బెంగళూరు ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్‌కు వచ్చిన ఢిల్లీ ఇన్నింగ్స్ నెమ్మదిగానే మొదలైంది. లారెన్ బెల్ కట్టడి చేయడం (4-0-19-0)తో ఆ జట్టు 3 ఓవర్లకు 9 రన్స్ మాత్రమే చేయగలిగింది. కానీ ఆ తర్వాతే ఢిల్లీ బ్యాటర్లు బాదుడుకు శ్రీకారం చుట్టారు. షెఫాలీ వర్మ (20) మినహా క్రీజులోకి వచ్చినవారంతా తమవంతు తలో చేయి వేయడంతో డబ్ల్యూపీఎల్ ఫైనల్ చరిత్రలోనే క్యాపిటల్స్ భారీ స్కోరు చేయగలిగింది. సయాలి 4వ ఓవర్లో లిజెల్లె లీ (30 బంతుల్లో 37, 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) రెండు సిక్స్‌లు బాదింది. శ్రేయాంక ఓవర్లోనూ ఆమె 4, 4, 6 దంచడంతో ఢిల్లీ స్కోరు వేగం పుంజుకుంది. లీ స్థానంలో వచ్చిన జెమీమా.. బెంగళూరు బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడటంతో 11 ఓవర్లకు ఆ జట్టు స్కోరు వంద పరుగుల మార్కును దాటేసింది. శ్రేయాంక 12వ ఓవర్లో మూడు బౌండరీలు కొట్టిన ఢిల్లీ సారథికి వోల్వార్ట్ అద్భుత సహకారం అందించింది. 32 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తిచేసిన జెమీమాను క్లెర్క్ 16వ ఓవర్లో పెవిలియన్‌కు పంపింది. ఆఖర్లో హెన్రీ.. నాలుగు బౌండరీలు, రెండు సిక్సర్లతో అలరించింది.

### సంక్షిప్త స్కోర్లు

ఢిల్లీ: 20 ఓవర్లకు 203/4 (జెమీమా 57, లారా 44, అరుంధతి 1/40, సయాలి 1/46);


బెంగళూరు: 19.4 ఓవర్లకు 204/4(స్మృతి 87, వోల్ 79, హెన్రీ 2/34, మణి 1/19)




# నేడే ఫైనల్ పోరు

ఐసీసీ అండర్-19 వన్డే ప్రపంచకప్‌లో యువ భారత జట్టు.. నేడు ఇంగ్లండ్‌తో జరుగబోయే ఫైనల్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. ఇరుజట్లూ టోర్నీలో అపజయమన్నదే లేకుండా ఫైనల్ చేరి టైటిల్ పోరుకు సిద్ధమయ్యాయి. ఈ టోర్నీలో భారత్ ఇప్పటికే 5 టైటిల్స్ గెలిచి ఆరో కప్పుపై కన్నేసింది. ఇంగ్లండ్‌కు మాత్రం 1998 తర్వాత మళ్లీ ట్రోఫీ దక్కలేదు. ఈసారి ఎలాగైనా 28 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించాలని ఆ జట్టు బరిలోకి దిగుతున్నది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ప్రారంభమయ్యే మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో వీక్షించొచ్చు.

# తీవ్రంగా గాయపడ్డ బెన్ స్టోక్స్



ఇంగ్లండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రాక్టీస్‌లో బాల్ తగలడంతో తన ముఖానికి గాయమైందని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఫొటోను షేర్ చేశాడు. అందులో బెన్ స్టోక్స్ కన్ను బాగా వాచిపోవడంతో పాటు పెదవి, ముక్కుకు గాయమైనట్లు కనిపిస్తోంది. ఈ ఫొటోకు స్టోక్స్ 'బంతి పరిస్థితి ఎలా ఉందో మీరు చూడాలి'అని నవ్వుతూ ఉన్న ఎమోజీతో క్యాప్షన్‌గా పేర్కొన్నాడు.ఇంగ్లండ్ మీడియా కథనాల ప్రకారం.. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు స్టోక్స్‌కు ఈ గాయం కాలేదని తెలుస్తోంది. తన సహచర ఆటగాళ్లతో పక్కన నిలబడి ఉన్న సమయంలో ఆకస్మాత్తు వచ్చిన బంతిని స్టోక్స్ గమనించలేదని, అది నేరుగా అతని ముఖం కుడి వైపున బలంగా తాకినట్లు సమాచారం. స్టోక్స్ ఇప్పటికే యాషెస్ సిరీస్‌లో అయిన గాయంతో ఇబ్బంది పడుతున్నాడు.పరిమిత ఓవర్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన స్టోక్స్.. కేవలం టెస్ట్ ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. జూన్‌లో న్యూజిలాండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌తో మైదానంలోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. ఈ గాయం నుంచి స్టోక్స్ త్వరగా కోలుకోవాలని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.యాషెస్ సిరీస్‌లో ఎదురైన ఘోర పరాజయం (4-1) తర్వాత బెన్ స్టోక్స్ కెప్టెన్సీపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. జట్టు ప్రదర్శన ఇంత దారుణంగా ఉన్నా, తన ఆటగాళ్లను స్టోక్స్ వెనుకేసుకురావడంపై దిగ్గజ బౌలర్ జేమ్స్ ఆండర్సన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'జోష్ టంగ్, బ్రైడన్ కార్సేలు నిలకడగా బౌలింగ్ చేశారని స్టోక్స్ మెచ్చుకోవడం చూస్తుంటే నాకు రాయ్ కీన్ (ఫుట్‌బాల్ దిగ్గజం) గుర్తొచ్చాడు. రోజంతా జట్టు కోసం కష్టపడటం అనేది ఒక ఆటగాడి బాధ్యత. అలా చేయలేనప్పుడు మీరు తప్పు క్రీడను ఎంచుకున్నట్లే' అని ఘాటుగా విమర్శించారు. యాషెస్ ఐదో టెస్ట్ తర్వాత స్టోక్స్ తన జట్టుకు అండగా మాట్లాడాడు. 'మా ప్రయత్నాన్ని ఎవరూ ప్రశ్నించలేరు. కేవలం వ్యూహాలను అమలు చేయడంలో విఫలమవ్వడం వల్లే ఓడిపోయాం. ఈ పర్యటనలో మేము చాలా క్యాచ్‌లు వదిలేశాం. అది మాకు భారీ నష్టాన్ని చేకూర్చింది. కానీ జట్టు నిబద్ధతను, శక్తిని నేను తప్పుబట్టలేను. మేము బాగా ఆడలేదని మాకు తెలుసు, ఆ బాధ్యతను మేము స్వీకరిస్తాం. అయితే ఆటగాళ్ల చిత్తశుద్ధిని ఎవరూ శంకించకూడదు.'అని స్టోక్స్ చెప్పుకొచ్చాడు.

# చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ

ఐసీసీ అండర్-19 ప్రపంచ కప్‌లో వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. భారతదేశం తరపున అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాట్స్‌మన్‌గా అతను నిలిచాడు. బీహార్‌లోని సమస్తిపూర్‌కు చెందిన ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్, హరారేలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఐసీసీ పురుషుల అండర్-19 ప్రపంచ కప్ 2026 సెమీఫైనల్‌లో భారతదేశం తరపున ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. 33 బంతుల్లో 68 పరుగుల ఇన్నింగ్స్‌లో అతను నాలుగు సిక్సర్లు బాదాడు. సూర్యవంశీ నాలుగు సిక్సర్లతో అండర్-19 ప్రపంచ కప్‌లో అతని మొత్తం 15 సిక్సర్లు బాదారు, సంజు సామ్‌సన్ 13 గౌరవ్ ధీమాన్ 12 సిక్సర్ల రికార్డు కంటే మూడు ఎక్కువ. భారతదేశం సెమీఫైనల్‌లో ఆఫ్ఘనిస్తాన్‌ను ఏడు వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. 014 టీ20 ప్రపంచ కప్‌లో సంజు సామ్‌సన్ భారతదేశం తరపున ఆరు మ్యాచ్‌లు ఆడి 12 సిక్సర్లు కొట్టగా, ధీమాన్ రెండు ఎడిషన్‌లలో (2004, 2006) 13 మ్యాచ్‌లు ఆడి 12 సిక్సర్లు కొట్టాడు. వైభవ్ సూర్యవంశీ, అండర్-19 ప్రపంచ కప్‌లో భారతదేశం తరపున అత్యధిక సిక్సర్లు బాదిన సామ్ సన్ రికార్డును బద్దలు కొట్టడంతో పాటు, అండర్-19 ప్రపంచ కప్‌లో ఒకే ఎడిషన్‌లో భారత జట్టు తరపున అత్యధిక సిక్సర్లు బాదిన మాజీ రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రికార్డును కూడా బద్దలు కొట్టాడు. అండర్-19 ప్రపంచ కప్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు బాదిన రికార్డు న్యూజిలాండ్‌కు చెందిన ఫిన్ అలెన్, దక్షిణాఫ్రికాకు చెందిన డెవాల్డ్ బ్రూయిస్ పేరిట ఉంది. అలెన్ రెండు ఎడిషన్లలో (2016, 2018) న్యూజిలాండ్ తరపున 12 మ్యాచ్‌లు ఆడి 18 సిక్సర్లు బాదగా, 2022 ఎడిషన్‌లో బ్రూయిస్ 18 సిక్సర్లు బాదాడు. ఫైనల్‌లో వైభవ్ అలెన్ రికార్డును బద్దలు కొట్టగలడు. అతనికి ఇప్పుడు నాలుగు సిక్సర్లు అవసరం. ఐసిసి పురుషుల అండర్-19 ప్రపంచ కప్‌లో ఒకే ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు బ్రూయిస్ పేరుపై ఉంది. 2022 అండర్-19 ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికా తరపున ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ ఆరు మ్యాచ్‌ల్లో 18 సిక్సర్లు కొట్టాడు. బుధవారం 311 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే సూర్యవంశీకి బ్లూ జట్టు 50 పరుగుల మార్కును దాటడానికి కేవలం 24 బంతులు మాత్రమే అవసరం అయ్యాయి. అతను ఆరోన్ జార్జ్‌తో కలిసి 9.3 ఓవర్లలో మొదటి వికెట్‌కు 90 పరుగులు జోడించాడు.




# పాక్‌తో ఆడటానికి నో చెప్పలేదు..
# వారే నో చెప్పారు

## టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

మరో రెండు రోజుల్లో టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభం కానుంది. అయితే.. ఈ మెగా టోర్నీలో భారత్‌తో మ్యాచ్‌ను ఆడబోమని పాక్ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా భారత్, పాక్ జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. పాక్ ప్రభుత్వ నిర్ణయం కారణంగా భారత్, పాక్ మ్యాచ్ పై అనిశ్చితి ఏర్పడింది. తాజాగా భారత్‌తో మ్యాచ్ ఆడమని పాక్ ప్రభుత్వ ప్రకటనపై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తొలిసారి స్పందించాడు. పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడమని తాము ఎన్నడూ చెప్పలేదన్నాడు. ఆ జట్టుతో మ్యాచ్ ఆడేందుకు తాము కొలంబో వెళతామన్నాడు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఫ్లైయిన్ టికెట్స్ కూడా బుక్ అయ్యాయని తెలిపాడు. సూర్యకుమార్ ఏం మాట్లాడంటే.. మా వైఖరి చాలా స్పష్టంగా ఉంది. మేము వారితో (పాక్) ఆడటానికి నో చెప్పలేదు, వారే నో చెప్పారు. మా విమానాలు బుక్ అయ్యాయి. మేము కొలంబోకు వెళ్తున్నాము. మేం మొదట యూఎస్‌తో ఆ తరువాత నమీబియాతో ఆడతాం. ఆ తరువాత కొలంబో వెళతామని సూర్యకుమార్ యాదవ్ విలేకరుల సమావేశంలో తెలిపాడు. ఐసీసీ టీ20 ప్రపంచ కప్ గ్రూప్ స్టేజ్ లో భారత్‌తో మ్యాచ్‌ను ఆడమని మరోసారి పాకిస్తాన్ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ప్రధాన షెహబాబ్ షరీఫ్ తెలిపారు. దీనిపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పందించారు. పాకిస్తాన్ ప్రభుత్వ నిర్ణయంతో బీసీసీఐకి ఎలాంటి సంబంధం లేదన్నాడు. ఐసీసీనే దీనిపై తుది నిర్ణయం తీసుకుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఐసీసీ ఏ నిర్ణయం తీసుకున్నా కూడా దానికి తాము కట్టుబడి ఉంటామన్నాడు.

# భారత్‌తో మ్యాచ్ ఆడేది లేదు

## భారత్‌తో మ్యాచ్ బహిష్కరణపై పాక్ ప్రధాని



టీ20 ప్రపంచకప్‌లో భాగంగా భారత్‌తో ఫిబ్రవరి 15న జరగబోయే మ్యాచ్‌లో ఆడబోమని పాక్ ఇప్పటికే స్పష్టం చేసింది. టోర్నీలోని మిగతా మ్యాచ్‌లు ఆడతామని, ఇండియాతో మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్లు దాయాది దేశం ప్రకటించింది. అయితే తాజాగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా భారత్?తో తాము మ్యాచ్ ఆడబోమని తేల్చి చెప్పారు. ఇస్లామాబాద్?లో జరిగిన ఫెడరల్ క్యాబినెట్ సమావేశంలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'టీ20 వరల్డ్‌కప్ విషయంలో మేం స్పష్టమైన వైఖరి తీసుకున్నాం. భారత్‌తో మ్యాచ్ ఆడకూడదని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయించాం. క్రీడల్లో రాజకీయాలు ఉండకూడదు. అయినా ఇది సరైన నిర్ణయమే' అని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. అంతకుముందు పాకిస్థాన్ ప్రభుత్వం కూడా ఎలాంటి కారణం చెప్పకుండా భారత్?తో జరిగే మ్యాచ్?లో తమ జట్టు మైదానంలోకి దిగదు అని పేర్కొంది. ఈ విషయాన్ని ఎక్స్? వేదికగా ప్రకటించింది. టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌తో జరిగే గ్రూప్-దశ మ్యాచ్‌ను బహిష్కరించాలని పాకిస్థాన్ నిర్ణయించిందని తెలిపింది. ఈ ప్రకటనపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'ఎంపికచేసుకుని మ్యాచ్‌లు ఆడటం గ్లోబల్ టోర్నమెంట్ స్ఫూర్తికి విరుద్ధం. అన్ని అర్హత పొందిన జట్లు షెడ్యూల్ ప్రకారం ఆడాల్సిందే. ఇది క్రికెట్ సమగ్రత, న్యాయం, పోటీ తత్వాన్ని దెబ్బతీస్తుంది. జాతీయ విధాన విషయాలలో ప్రభుత్వాల పాత్రలను ఐసిసి గౌరవిస్తుంది. అయినప్పటికీ ఈ నిర్ణయం ప్రపంచ క్రీడకు లేదా పాకిస్థాన్?లోని లక్షలాది మంది అభిమానుల సంక్షేమానికి అనుకూలంగా లేదు. పాక్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తన సొంత దేశంలో క్రికెట్‌కు ఉన్న ముఖ్యమైన, దీర్ఘకాలిక ప్రభావాలను పరిగణనలోకి తీసుకుంటుందని ఐసిసి ఆశిస్తోంది. ఎందుకంటే ఇది ప్రపంచ క్రికెట్ పర్యావరణ వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉంది. పీసీబీ అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలని ఆశిస్తున్నాం' అని ఐసీసీ పేర్కొంది. భద్రతా కారణాలంటూ భారత్‌లో ఆడేందుకు బంగ్లాదేశ్ నిరాకరించింది. భారత్?లో భారత్?లో జరగాల్సి ఉన్న తమ మ్యాచ్?ల ?వేదిక మార్చాలని కోరింది. అయితే దీనిని ఐసీసీ తోసిపుచ్చింది. షెడ్యూల్ ప్రకారమే బంగ్లాదేశ్? జట్టు భారత్?లో మ్యాచ్?లు ఆడాల్సిందేనని స్పష్టం చేసింది. దీంతో టీ20 వరల్డ్?కప్ టోర్నీ నుంచి బంగ్లాదేశ్ తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. ఐసీసీ స్కాట్లాండ్‌ను ప్రత్యామ్నాయ జట్టుగా తీసుకుంది. వరల్డ్ కప్ చరిత్రలో జట్లు ఆడటానికి నిరాకరించడం ఇది మొదటిసారి కాదు. 1996లో భద్రతా కారణాల దృష్ట్యా ఆస్ట్రేలియా, వెస్ట్?ఇండీస్ జట్లు శ్రీలంకలో ఆడేందుకు నో చెప్పాయి. 2003లో ఇంగ్లాండ్ జింబాబ్వేతో, న్యూజిలాండ్ కెన్యాలో ఆడేందుకు నిరాకరించాయి. ఆ సమయాల్లో కూడా ఐసీసీ నిబంధనల ప్రకారం ప్రత్యర్థి జట్లకే పాయింట్లు కేటాయించారు. ఇటీవల జింబాబ్వే, న్యూజిలాండ్ అండర్ 19 జట్లు కూడా ఇదే తరహాలో తప్పుకున్నప్పుడు ఐసీసీ కఠినంగానే వ్యవహరించింది. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ అంటే ప్రసారదారులకు, స్పాన్సర్లకు కోట్లాది రూపాయల ఆదాయం వస్తుంది. 2012 నుండి ఐసీసీ కావాలనే ఈ రెండు జట్లను ఒకే గ్రూప్‌లో ఉంచుతూ వస్తోంది. ఇప్పుడు పాక్ బహిష్కరణ వల్ల కేవలం పాయింట్లే కాకుండా క్రికెట్ ప్రపంచానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. పరుగులు, వికెట్లతో తేలాల్సిన ఈ మ్యాచ్ ఇప్పుడు నిబంధనల పుస్తకాలతో ముగియనుండటం క్రికెట్ ఫ్యాన్స్‌ను నిరాశకు గురిచేస్తోంది. ఇక పాక్ తీసుకున్న ఈ రిస్క్ ఆ జట్టు భవిష్యత్తును ప్రమాదంలో పడేలా ఉంది. మరి ఐసీసీ ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తుందో వేచి చూడాలి.



## బన్సాలీ మూవీ.. దో దీవానే షెహర్ మే’

బాలీవుడ్ స్టార్ నిర్మాత సంజయ్ లీలా భన్సాలీ నిర్మాణంలో సిద్ధాంత్ చతుర్వేది, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న రొమాంటిక్ డ్రామా ’దో దీవానే షెహర్ మే’. ఈ చిత్రం ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా చిత్రయూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. అరేంజ్డ్ మ్యారేజ్ సెటప్‌లో కలిసిన ఇద్దరు వ్యక్తులు (శశాంక్ మరియు రోష్ని) మధ్య చిగురించిన ప్రేమ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. శశాంక్ (సిద్ధాంత్) తన ఉచ్చారణ సమస్యలతో ఇబ్బంది పడుతుంటే, రోష్ని (మృణాల్) తన అందం విషయంలో బాధపడుతూ ఉంటుంది. ఇద్దరు అసంపూర్ణమైన వ్యక్తులు ఒకరినొకరు ఎలా అర్థం చేసుకున్నారనేదే ఈ సినిమా. నేటి తరం యువత ప్రస్తుతం ఎదుర్కొంటున్న అభద్రతా భావం, ఒత్తిడి, నిజమైన ప్రేమ వెతుకులాటను ప్రతిబింబించేలా ఈ సినిమాను దర్శకుడు రవి ఉద్యవార్ తెరకెక్కించాడు. తెలుగులో ’ఖుషి’, ’హాయ్ నాన్న’ వంటి చిత్రాలతో సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాతోనే బాలీవుడ్‌కు పరిచయం అవుతుండటం విశేషం. భన్సాలీ ప్రొడక్షన్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో ఇలా అరుణ్, జాయ్ సేన్ గుప్తా కీలక పాత్రలు పోషించారు.

## మరో జన్మంటూ ఉంటే.. దర్శకుడిగా పుట్టను : గుణశేఖర్



బలమైన కథలు, భారీ సెట్స్‌లకు పెట్టింది పేరు దర్శకుడు గుణశేఖర్. ’బాల రామాయణం’ ’చూడాలని ఉంది’, ’ఒక్కడు’లాంటి సినిమాలతో సత్తా చాటిన ఆయన ఇప్పుడు ఈతరం కథతో ’యుఫోరియా’ ను తెరకెక్కించారు. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ’మరో జన్మంటూ ఉంటే దర్శకుడిగా పుట్టను’ అని ఇటీవల వ్యాఖ్యానించారు. ’డైరెక్టర్‌గా ప్రతిభ చాటిన మీరు అలా ఎందుకు అనాల్సి వచ్చింది? ట్రోలింగ్ కారణమా?’ అని గురువారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఓ విలేకరి ప్రశ్నించగా.. గుణశేఖర్ సమాధానమిచ్చారు. ట్రోలింగ్ సమస్య కాదు. అది ఎప్పుడూ ఉంటుంది. ఓ దర్శకుడి ఒత్తిడి గురించి చెబుతూ ఆ మాట అన్నాను. డైరెక్టర్ సీటులో కూర్చున్న ఎవరికైనా స్ట్రెస్ తప్పదు. ఏ ఉద్యోగంలోనైనా తృప్తి ఉంటుందిగానీ దర్శకులకు ఉండదు. తృప్తి ఉంటేనే కంటినిండా నిద్రపడుతుంది. అలాంటి నిద్రను 1992లో వదిలేసిన నేను ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నా. మళ్లీ హాయిగా వచ్చే జన్మలోనే నిద్రపోవాలన్న ఉద్దేశంతో డైరెక్టర్‌గా పుట్టను అని అన్నాను‘ అని వివరణ ఇచ్చారు. భూమిక, సారా అర్జున్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదల కానుంది. తాజా ప్రెస్‌మీట్‌లో భూమిక, గుణశేఖర్ కుమార్తె, నిర్మాత నీలిమ గుణ తదితరులు పాల్గొన్నారు. విలేకరులతో ’యుఫోరియా’ టీమ్ పంచుకున్న విశేషాలివీ.. హైదరాబాద్‌లో జరిగిన ఓ సంఘటనను యథాతథంగా తెరపైకి తీసుకొచ్చారన్న టాక్ వినిపిస్తోంది. ముందుగా కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాని తీయాలని నిర్ణయించుకున్నా. కానీ, కథ రాయడం మొదలుపెట్టాక అన్ని నగరాల్లోనూ, విదేశాల్లోనూ అలాంటి ఘటనలు జరిగాయి. ఈ సినిమాలోని సీన్స్ వేర్వేరు ప్రాంతాల్లో ఘటనలను గుర్తుచేస్తాయన్నారు.

# నేటి నుంచి ఓటిటిలోకి రాజాసాహెబ్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి కాంబినేషన్‌లో వచ్చిన క్రేజీ హారర్-కామెడీ మూవీ ’ది రాజాసాబ్’ ఓటీటీలోకి రాబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం విడుదలైన నెల రోజుల్లోపై ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్ అత్యంత భారీ ధరకు ఈ సినిమా హక్కులను సొంతం చేసుకోగా.. ఫిబ్రవరి 6 నుంచి ఈ సినిమా జియో హాట్‌స్టార్‌లో తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అయితే ఓటీటీ వెర్షన్‌కి సంబంధించి గుడ్ న్యూస్ తెలిపింది చిత్రయూనిట్. ఈ సినిమా ఎక్స్టెండెడ్ కట్‌తో ఓటీటీలోకి రాబోతున్నట్లు ప్రకటించింది. దీంతో థియేటర్‌లో మిస్ అయిన ప్రేక్షకులకి ఇది గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. ప్రభాస్‌ను వింటేజ్ లుక్‌లో చూపిస్తూ మారుతి తెరకెక్కించిన ఈ చిత్రంలో సంజయ్ దత్, మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)కు అమ్మానాన్న అన్నీ నాయనమ్మ గంగాదేవి(జరీనా వహాబ్)నే. గంగాదేవికి ఆల్జీమర్స్. ప్రతి విషయాన్ని మర్చిపోతుంటుంది. కాకపోతే ఎప్పుడో తనని విడిచిపెట్టి వెళ్ళిపోయిన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం గుర్తుపెట్టుకుంటుంది. తాత కనకారాజు కోసం వెదుకుతున్న రాజుకు కొన్ని సంచలన నిజాలు తెలుస్తాయి. నర్సాపూర్ అడవిలోని ఓ రాజమహల్ వున్నాడనే సంగతి తెలుసుకుంటాడు. ఆ రాజమహల్ అడుగుపెట్టిన రాజుకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి ? కనకరాజు గురించి ఎలాంటి నిజాలు తెలుసుకున్నాడు? అసలు గంగాదేవి గతం ఏమిటి? కనకరాజు గంగాదేవిని ఎందుకు వదిలివెళ్ళిపోయాడు? తన లక్ష్యం ఏమిటి? నాయనమ్మ కోసం రాజు ఎలాంటి పోరాటం చేశాడనేది మిగతా కథ.




## త్రిప్తి దిమ్రీ ఆరెంజ్ లుక్ కిల్లింగ్

‘యానిమల్’ ఫేం త్రిప్తి దిమ్రీ తన సోషల్ మీడియా పోస్ట్‌లతో రెగ్యులర్‌గా ట్రెండింగ్‌లో నిలుస్తోంది. ఈ బోలిల్డ్ బ్యూటీ ఎంచుకునే దుస్తులు, స్టైలింగ్ చాలా మోడ్రన్‌గా, అదే సమయంలో క్లాసీగా ఉంటాయి. ఆమె తన లుక్స్‌తో నేటి జెన్ జెడ్ యువతను ఆకర్షించంలో ఎప్పుడూ విఫలం కాలేదు. త్రిప్తి ఫ్యాషన్ సెన్స్ చాలా సహజంగా ఉండటమే తన ప్రత్యేకత. త్రిప్తి మరోసారి ఆరెంజ్ లుక్ లో అదరగొట్టింది. నేటి జెన్ జెడ్ లో తనదైన యూనిక్ లుక్ తో దూసుకుపోయే సత్తా ఉందని నిరూపిస్తోంది. ఓవైపు ట్రెడిషనల్ లుక్ లో కనిపిస్తూనే, మరోవైపు తనలోని బోలిల్డ్ యాంగిల్ ని ఎలివేట్ చేసేందుకు త్రిప్తి వెనకాడదు. ఇది నేటితరాన్ని విపరీతంగా ఆకర్షిస్తుంది. తాజాగా ఆరెంజ్ లెహంగాలో త్రిప్తి అందచందాలు సంథింగ్ స్పెషల్ గా ఆకర్షిస్తున్నాయి. అయితే త్రిప్తీకి కెరీర్ పరంగా ఇంత హైప్ ఎందుకు? అంటే, నిజానికి త్రిప్తి చాలా కాలంగా పరిశ్రమలో ఉన్నారు. లైలా మజ్నూ, బుల్బుల్, ఖాలా వంటి సినిమాల్లో తన అద్భుతమైన నటప్రదర్శనతో కట్టి పడేసింది. కానీ అప్పట్లో ఈ బ్యూటీకి రావలసినంత గుర్తింపు రాలేదు. కానీ యానిమల్ తన లైఫ్ గేమ్ ఛేంజర్ గా మారింది. ఈ సినిమాలో జోయా పాత్రతో త్రిప్తి మెరుపులు మెరిపించింది. ఆ పాత్రలోని బోలినెస్, యూనిక్ ఎమోషన్స్ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యాయి. ఆ తర్వాత నేషనల్ క్రష్ గా యువహృదయాలను కొల్లగొడుతోంది. బ్యాడ్ న్యూజ్ అనే బోల్డ్ చిత్రంలోను త్రిప్తి టూ గ్లామరస్ పాత్రతో మెప్పించింది. యానిమల్ సీక్వెల్ యానిమల్ పార్క్‌లో త్రిప్తి పాత్ర ఉంటుందా? అంటే.. యానిమల్ పార్క్‌లో త్రిప్తి దిమ్రీ పాత్ర కచ్చితంగా ఉంటుందా? అంటే ఇంకా చెప్పలేం. మొదటి భాగం చివరలో ఆమె పాత్ర గురించి ఒక చిన్న సస్పెన్స్ మిగిల్చారు. రణ్‌విజయ్ (రణబీర్ కపూర్)- అజీజ్ మధ్య జరిగే ఘర్షణలో ఆమె పాత్ర ఎంట్రీ ఉంటుందా? అన్నది ప్రస్తుతానికి సస్పెన్స్. సందీప్ వంగా రూపొందిస్తున్న ‘స్పిరిట్’ చిత్రంలో త్రిప్తి దిమ్రీ కథానాయికగా ఎంపికవ్వడం బిగ్ జాక్ పాట్ అని చెప్పాలి. ఇది కేవలం గ్లామర్ పాత్రే కాకుండా కథలో ప్రాధాన్యత ఉన్న పాత్రగా ఉంటుందని టాక్. సందీప్ వంగా సినిమాల్లో హీరోయిన్ పాత్రలు కూడా చాలా బలంగా ఉంటాయి.. కాబట్టి మరోసారి త్రిప్తి నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో కనిపిస్తుందని అంచనా వేస్తున్నారు.

## అట్లీ, అల్లు అర్జున్ మూవీ

### రష్మిక హీరోయిన్ అంటూ ప్రచారం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ వరల్డ్ చిత్రం ఎఎ22 ఇప్పటికే సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, దీనిపై అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటు తున్నాయి. సినిమా గురించి చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ చిత్రంలో నటించే హీరోయిన్‌ల గురించి మరో క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇప్పటికే బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటు మరో ముగ్గురు కథానాయికలు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, రష్మిక మందన పేర్లు ప్రముఖంగా వినిపించగా, ఇప్పుడు రష్మిక మందన నిజంగానే షూటింగ్‌లో జాయిన్ అయిందన్న వార్త మరింత హైప్ క్రియేట్ చేస్తోంది. ముంబైలో జరుగుతున్న షెడ్యూల్‌లో రష్మిక పాల్గొంటోందని, అల్లు అర్జున్, జాన్వీ కపూర్, ’కుబేర’ ఫేమ్ జిమ్ సర్భలతో కలిసి కీలక సన్నివేశాల్లో నటిస్తోందని ఓ ఆంగ్ల మీడియా ఛానల్ వెల్లడించింది. దాదాపు నెల రోజుల పాటు కొనసాగే ఈ షెడ్యూల్‌లో యాక్షన్ ఎపిసోడ్స్‌తో పాటు ఎమోషనల్ సీన్స్ చిత్రీకరించనున్నట్లు సమాచారం. రమ్యకృష్ణ, యోగిబాబు వంటి ప్రముఖ నటీనటులు కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇదే సమయంలో విజయ్ దేవరకొండ,రష్మిక మందన పెళ్లి వార్తలు కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండటంతో ఈ మూవీపై మరింత ఆసక్తి పెరిగింది. ’పుష్ప’ సిరీస్‌లో అల్లు అర్జున్ , రష్మిక జంట బ్లాక్‌బస్టర్ హిట్ ఇవ్వడంతో ఈ కాంబో మళ్లీ రిపీట్ అవుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఈ చిత్రంలో రష్మిక నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుందన్న రూమర్స్ కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు ఆమె కెరీర్‌లో చేయని సరికొత్త పాత్రలో, ఛాలెంజింగ్ రోల్‌లో కనిపించనుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. యూనివర్స్ కాన్సెప్ట్‌తో విజువల్ వండర్‌గా తెరకెక్కుతుండగా, అల్లు అర్జున్ మల్టిపుల్ క్యారెక్టర్స్‌లో కనిపించనున్నట్లు సమాచారం.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463